




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 209 వెల : 4 బుధవారం 16 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# భారత్‌లో టెస్లా

ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
-ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్



2లో

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

### క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
### ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు



**కాలిఫోర్నియా, జులై 15:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్‌ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మిగతా2లో...

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



2లో

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

### జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి
### దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి
### ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 15:** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు
కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి
పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



2లో

# అమిత్ షాతో భేటీ

### ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు
### ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

**ఢిల్లీ: జులై 15:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రా నికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొం టున్న ందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. చంద్ర బాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. మిగతాది 2లో...



# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

### - డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జులై 15:** ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊ హకు అందదని ఆయన అన్నారు. తెల ంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇం డస్ట్రీ సమావేశంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించ వచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంద న్నారు. ప్రభుత్వం మిగతాది 2లో...

# తెలంగాణకు అన్యాయం జరగదు

☛బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి ☛కేంద్ర హోంమంత్రి బండి సంజయ్




**కరీంనగర్,జూలై15:** తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమాన మేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. మిగతాది 2లో...



2లో

# గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు



2లో

### ఆర్డినెన్స్ ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి: ఆర్. కృష్ణయ్య

# ఫోన్ ట్యాపింగ్ కేసు

### - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు



**హైదరాబాద్, జులై 15:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది.??ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసి ందే. ఈ ఫోన్ ట్యాపింగ్ మిగతాది 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్





ముంబై, జులై 15: టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

### - మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు - కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి - పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



/హైదరాబాద్,జులై 15: హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు- చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళు_న్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

# గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు



/పెద్దపల్లి,జూలై15): పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఇద్దరు నేతలు పోలీసులకు లొంగిపోయారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమా వేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఈ వివరాలను వెల్లడించారు. లొంగి పోయిన మావోయిస్టుల్లో ఒకరు తెలంగాణ రాష్ట్ర కమిటీ- సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న కాగా, మరొకరు బస్తర్ ఏరియా కమిటీ- కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అంకూభాయ్. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా మావోయిస్టు ఉద్య మంలో క్రియాశీలంగా పాల్గొంటూ అజ్ఞాత జీవితం గడిపారు. ముఖ్యంగా లచ్చన్న మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలోని పారుపల్లి గ్రామానికి చెందినవారు. పార్టీ లోపలున్న అనేక విభేదాలు, ఆరోగ్య సమస్యలు, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒడిదుడుకుల జీవితాన్ని కొనసాగించడం కష్టంగా మారటంతో ఈ నేతలు రహస్య అజెండాను విడిచి ప్రభుత్వానికి లొంగిపోయినట్లు- తెలుస్తోం ది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరఫున లచ్చన్నకు రూ.20 లక్షలు, అంకూభాయ్‌కు రూ.5 లక్షలు నగదుగా బహుమతిగా అందజేశారు. వీరి లొంగింపు మావోయిస్టు ఉద్యమానికి మరో తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు. లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం, భద్రతతో పాటు- జీవనోపాధి కల్పనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ విధానాల ప్రకారం ఈ దంపతుల పునర్వాస ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఈ లొంగింపు ఘటనతో మావోయిస్టు ఉద్యమ బలహీ నపడుతున్న సంకేతాలే తెలుస్తున్నాయి. అటు పోలీసుల వ్యూహాత్మక చర్య లు, ఇటు ప్రభుత్వ పునరావాస పథకాలు ప్రభావితం చేస్తున్నట్లు- నిపుణుల అభిప్రాయం.

# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్

# తెలంగాణకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేందప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు- తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

# ఆర్డినెన్స్ ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి: ఆర్. కృష్ణయ్య



/హైదరాబాద్,జులై 15:స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్‌ల అమలుపై ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే గవర్నర్ ఆమోదం పొంది కాలయాపనకు ఆస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్‌ల ఆర్డినెన్స్ అమలు, న్యాయపరమైన అంశాలపై మంగళవారం కాచిగూ డలోని ఓ హెూటల్‌లో బిసి సంక్షేమ సంఘం, అడ్వకేట్ జెఎసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. రిజర్వేషన్ల పెంపుకు సంబంధించి పంచాయతీరాజ్ చట్టం -2018లోని సెక్షన్ 285(ఎ)లో

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

(మొదటి పేజి తరువాయి)

మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్‌ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# బల్క్ డ్రగ్స్‌రాజధానిగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం కోరారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించా : కేటీఆర్

### - ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్ - రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



హైదరాబాద్,జులై 15: రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)



పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు. గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినం దుకు ముఖ్యమంత్రి కేంద్రనికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చి ంచడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

# బీజాపూర్‌లో ఇద్దరు ఉపాధ్యాయులను హత్య చేసిన మావోయిస్టులు



**కొత్తగూడెం ప్రగతి మైదాన్, జూలై 15:** ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు దారుణానికి ఒడిగట్టిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ప్రాథమిక వివరాలు ఇలా ఉన్నాయి. చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పీలూరు టెకామేట గ్రామాల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఇద్దరిని మావోయిస్టులు హత్య చేసినట్లు తెలుస్తోంది. మృతుల్లో పీలేరు గ్రామానికి చెందిన వినోద్ మాడే ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న సిఆర్పిఎఫ్ భద్రతా దళాలు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు.పోలీస్ ఇన్‌ఫార్మర్ నేపంతో మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారా? లేక ప్రతీకారేచ్ఛలో భాగమా..? అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసు అధికారులు విచారణ చేపట్టారు. ఘటన స్థలంలో ప్రత్యేక బలగాలు మోహరించి పరిసరాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నాయి. ప్రతీకారంతో రగిలిపోతున్న మావోయిస్టులు అదను కోసం ఎదురుచూస్తూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. చాప కింద నీరులా సాగుతున్న ఆపరేషన్ 'బ్లాక్ ఫారెస్ట్' చర్య ఉధృతం అవుతున్న నేపథ్యంలో మావోయిస్టులు ఇలాంటి దారుణాలకు పాల్పడడం శోచనీయం.

# 80 ఫీట్ల రోడ్ల వెడల్పు సరికాదు : నాయుడుపేట వాసులు



**ఖమ్మం రూరల్, జూలై 15 :** ప్రస్తుత ఉన్నటువ ంటి రహదారిని 80 ఫీట్ల వెడల్పునకు విస్తరించడం సరికాదని, తద్వారా అనేకమంది నిరుపేదలు రోడ్డున పడుతారని నాయుడుపేట కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట కాలనీలో రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు మార్కింగ్ ప్రక్రియ చేపట్టారు. విషయం తెలుసుకున్న కాలనీవాసులు మార్కింగ్ ను 80 ఫీట్ల వెడల్పునకు పెట్టి ఫైనల్ చేస్తున్న క్రమంలో సిబ్బందిని అడ్డుకున్నారు. 60 ఫీట్ల వెడల్పునకు మాత్రమే రోడ్డును విస్తరించాలని, 80 ఫీట్ల వెడల్పు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. దీంతో మార్కింగ్ ప్రక్రియను అధికారులు తాత్కాలికంగా నిలిపివేసి వెళ్లిపోయారు.ప్రత్యామ్నాయం చూపి రోడ్డు విస్తరణ చేపట్టాలిఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనాధారం గడుపుతున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో తమ ఇండ్లు పూర్తిగా కూల్చివేస్తే భార్యా పిల్లలతో రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే రోడ్డు విస్తరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. గతంలో 60 ఫీట్ల వెడల్పు అని చెప్పి, 80 ఫీట్లకు మార్కింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ఇబ్బందులను, ఇండ్లు కోల్పోవడం ద్వారా ఎదురయ్యే సమస్యలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయంపై ఎలాంటి ప్రకటన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా 80 ఫీట్ల విస్తరణకు ఒప్పుకునే ప్రసక్తి లేదని నాయుడుపేట కాలనీవాసులు తేల్చిచెప్పారు.

# రామంతాపూర్ భగాయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**రామంతాపూర్, జూలై 15 :** రామంతాపూర్ భగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ సర్వే నెంబర్ 40, 40/ బీరప్ప దేవాలయం వెనకాల లైన్‌లో మంజూరై అయి ప్రారంభోత్సవం జరగాల్సినటువంటి బ్రిడ్జ్ స్థలాన్ని ఈ రోజు కాలనీవాసులతో కలిసి మంగళ వారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బాక్స్ కల్వర్టు పనులను వచ్చే వారంలో ప్రారంభిస్తానని వాటితోపాటు కాలనీలో డ్రైనేజీ లైన్లు సీసీ రోడ్లు సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, సర్వ సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్, జర్నలిస్ట్ ఏ విజయేందర్ రెడ్డి, శంకర్, రమేష్ యాదవ్, హుస్సేన్, శివ యాదవ్, ఐలేష్ యాదవ్, గోపాల్,అశోక్, గోవింద్, శీను, పరశురాం, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# 'బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలి'



**ఖమ్మం రూరల్ :** కంటి తుడుపు చర్యగా కాకుండా బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధి చాటుకోవాలని బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల బీసీ సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ లో నిర్వహించే బీసీ సంఘాల ధర్నాకు మంగళవారం ఆయా బీసీ కులాల నాయకులు బయల్దేరి వెళ్లి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి చట్టబద్ధత కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా మాట నిలబెట్టుకోవాలన్నారు. బీసీలను మభ్యపెట్టి వేరే మార్గాన బిల్లు పెట్టి తూతూ మంత్రంగా రిజర్వేషన్ల ప్రక్రియ చేపడితే ఊరికినే ప్రసక్తే లేదని హెచ్చరించారు.గ్రామ గ్రామాన ప్రతి బీసీని కలిసి రిజర్వేషన్ల సాధనతో పాటు వాటి చట్టబద్ధతకు పోరాడుతామని హెచ్చరించారు. తద్వారా బీసీల సత్తా ఏంటో చూపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు అక్కినపల్లి వెంకన్న, జడ్పుల వెంకటేశ్, పేరం వెంకటేశ్వర్లు, మొర్రిమేకల నాగేశ్వరరావు, దుర్గయ్య, అశోక్, సుంకర వెంకన్న, చావిడి రామారావు, కొలిచాల మాధవరావు, దొంతగాని వెంకట్ నారాయణ, కుర్రి తిరుపతయ్య, తోట శ్రీకాంత్, చెన్నబోయిన కృష్ణయ్య, మట్టా శ్రీకాంత్, మరికంటి భద్రయ్య, నూకల సైదులు, శంకర్ రాజ్, దండి నరసయ్య, మేకల ఉదయ్, చీరాల వీరభద్రం, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, సురేశ్ గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం వారోత్సవ ర్యాలీ




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా క్రోసూరు మండలం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం నినాదం "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం"అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇది కేవలం మాతృత్వ సంబంధిత ఆరోగ్యానికి కాకుండా కుటుంబ సంక్షేమానికి కూడా అవసరం అన్నారు. ప్రతి తల్లి మీ శరీరము, మనసు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే తల్లి కావాలని ఆయన తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వం వారు నిర్ణయించిన వివాహ వయసు ఆడబిడ్డకు 21 సంవత్సరంలు, మగ బిడ్డకు 25 సంవత్సరములు అని పేర్కొన్నారు. తగిన వయసు వచ్చిన తర్వాత వివాహం చేయుట ద్వారా బాల్యవివాహాలను నివారించవచ్చు అన్నారు. "తల్లి కావడానికి సరైన వయసు ప్రకారం శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే మంచిది "అని తెలియజేయడం జరిగింది. తల్లిదండ్రులుగా మారే ముందు ఇది పిల్లల కనటానికి సరైన సమయం అవునా? కాదా? అని దంపతులు వైద్య సిబ్బంది సలహా తీసుకోవటం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భూలక్ష్మి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభ విజయవంతం

**ఉమ్మడి నల్గొండజిల్ల తిరుమలగిరి:** తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన ప్రజా పంపిణీ పాలన భహిరంగ సభకు ఈ నెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ శాసన సభాపతి గడ్డం ప్రసాద్?కుమార్, మండలి సభాపతి గుత్త సుకేందర్‌రెడ్డి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్,పార్లమెంట్ సభ్యులు చామల కిరన్ కుమార్ రెడ్డి,కుందూర్ రఘువీర్ రెడ్డి శాసన సభ్యులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్న భారీ బహిరంగ సభ పూర్తిగా విజయవంతంగ జరిగింది, సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై టిపిసిసి అధ్యక్షుల బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశంపై టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బోనగిరి పార్లమెంట్ ఇంచార్జులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యానారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు, అన్ని మండల నాయకులను సమన్వయం చేసి మండలాల ముఖ్య నాయకులను కలసి నియోజకవర్గ సమావేశం నిర్వహించి బహిరంగ సభ విజయం కొరకు కలసి కట్టుగా క్రుషి చేయడం వలన కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున తుంగతుర్తి భారీ బహిరంగ సభకు హాజరైనందున పూర్తి గ్రాండ్ సక్సెస్ అయింది. కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల్లో మంచి జోష్ నింపింది.ఈ సందర్భంగా జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కరన్‌కుమార్‌రెడ్డిజిల్లా శాసన సభ్యులకు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ గార్కి నియోజకవర్గంలోని 9 మండలాల అధ్యక్షులకు, రొండు పురపాలక సంఘాల అధ్యక్షులకు, మార్కెట్ కమిటి చేర్మెన్‌లకు వివిద అనుబంద సంస్థల అధ్యక్షులకు,ముఖ్య నాయకులకు తదితరులకు భారీ బహిరంగ సభను సమన్వయంగా కలసి పనిచేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి టిపిసిసి పక్షాణ భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జులుగపిసిసి ఉపాధ్యక్షులు కోటిమ్‌రెడ్డి వినయ్‌రెడ్డి పిసిసి ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,నూతి సత్యనారాయణ గౌడ్, ఈవి శ్రీనివాస్ రావు కలసి ప్రతి ఒక్కరికి పేరు పేరున క్రతజ్ఞతలు తెలజేసారు.



# వాకింగ్ చేస్తున్న నేతపై కాల్పులు హైదరాబాద్‌లో దారుణం




**హైదరాబాద్, జులై 15:** నగరంలోని దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు రాథోడ్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై కాల్పులు జరిపారు దుండగులు. (మంగళవారం) ఉదయం చందు రాథోడ్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు రాథోడ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఆపై అక్కడి నుంచి దుండగులు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు రాథోడ్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు రాథోడ్ కుటుంబంతో చైతన్యపురిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు రాథోడ్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఘటన స్థలంలో ఏడు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెండు గన్‌లతో ఫైరింగ్ చేసినట్లు కాప్స్ అనుమానిస్తున్నారు. సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ ఘటన స్థలానికి చేరుకున్నారు. పలు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చందుపై ఉన్న పాత కేసులను పరిశీలిస్తున్నారు. సీపీఐ ఎమ్మెల్యే రాజేష్‌తో చందు నాయక్ మధ్య వివాదాలు ఉన్నట్లు గుర్తించారు. నాగోల్ ప్రభుత్వ స్థలంలో కొంతమంది ప్రజలు గుడిసెలు వేసుకున్నారు. దాంతో అక్కడ ఉన్న కొంతమంది వ్యక్తులే చందుకు ప్రత్యర్థులుగా మారారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాల్పులు జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పోలీసుల ముందు లొంగిపోనున్న మావోయిస్టు కీలక నేతలు



**హైదరాబాద్:** వరుస ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో క్యాడర్‌ను కోల్పోతున్న మావోయిస్టులకుమరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు కీలక నేతలు ఆత్రం లచ్చన్న ఆత్రం అరుణ పోలీసులు ఎదుట లొంగిపోనున్నారు. సాయంత్రం 4 గంటలకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోతున్నారు. 30 ఏండ్లుగా అజ్ఞాతంలో ఉంటున్న లచ్చన్న.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్‌గా ఉన్నారు. ఆయన స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా. ఇక ఆత్రం అరుణ బస్తర్‌లో డివిజన్ కమిటీ సెక్రెటరీగా ఉన్నారు.వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు అనే పదం వినబడకుండా చేస్తాని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'ఆపరేషన్ కగార్' చేపట్టిన భద్రతా బలగాలు మావోయిస్టులు కనిపిస్తే చాలు అంతమొందిస్తున్నారు. ఈఏడాది ఇప్పటివరకు 357 మంది మావోయిస్టులు చనిపోయారు. అత్యధికంగా దండకారణ్యంలో 281 మందిని మట్టుబెట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు పెద్దసంఖ్యలో లొంగిపోతున్నారు. దండకారణ్యంలో కోలుకోలేని దెబ్బఆపరేషన్ కగార్‌తో దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఏడాది 357 మంది మావోయిస్టులను జవాన్లు హత్య చేసినట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు గోండి మాండలికం, ఇంగ్లిషులో 24 పేజీల బుక్‌లెట్‌ను విడుదల చేసింది. వీరిలో 136 మంది మహిళలు, నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 15 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారని వెల్లడించింది. దండకార్యణంలో అతిపెద్ద నష్టాన్ని చవిచూశామని, 281 మంది మావోయిస్టులను కోల్పోయామని అందులో పేర్కొంది. హత్యకు గురైన తమ అనుచరుల జ్ఞాపకార్థం జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చారు

# పీఎం కిసాన్ పేరుతో పరేషాన్ ఏపీకే లింక్ ఓపెన్ చేయగానే రూ.46 వేలు మాయం



**ఎల్లారెడ్డిపేట, జూలై 15 :** గత కొన్ని రోజులుగా పీఎం కిసాన్ పేరిట ఓ ఏపీకే లింక్ వస్తుండగా తెలియక ఓపెన్ చేస్తున్న పాపానికి ఖాతాలోని సొమ్ము ఖాళీ అవుతున్న ఉదంతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. దుమాలకు చెందిన బాధితుడు పెరుమాండ్ల అంజయ్య తాను మోసపోయిన తీరును వివరించాడు. ఈ నెల 13న సాయంత్రం తనకు పరిచయం ఉన్న వ్యక్తి నుంచి తమ సంఘం గ్రూపులో పీఎం కిసాన్ ఏపీకే లింక్ వచ్చింది.తమ సహచరులే పంపారనుకుని సదరు లింక్‌ను ఓపెన్ చేసి లింక్ అర్థం కాకపోవడంతో బ్యాక్ వచ్చి అలాగే ఉంచాడు. లింక్ ఓపెన్ కాగానే సైబర్ నేరగాళ్లు 14వ తేదీ రాత్రి 2 గంటల నుంచి 3.30 వరకు ఖాతాలో ఉన్న సొమ్ములోంచి రూ.46 వేలు దఫదఫాలుగా విత్‌డ్రా చేశారు. అంజయ్య ఉదయం లేచి తన వాట్సాప్ ఓపెన్ చేసే ప్రయత్నం చేయగా ఫోన్ పని చేయడం నిలిచిపోయి ఫోన్ వేడెక్కిపోయింది.వెంటనే అర్థం కాక తన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతా చెక్ చేసుకునే సరికి రూ.46 వేలు ఖాళీ కాగా సదరు బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసేందుకు ప్రయత్నం చేశాడు. అక్కడ పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని డబ్బులు ఇక రావని అన్నట్లు ఆరోపించాడు. వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసినప్పటికీ 2,3 గంటల సమయం తర్వాత రెస్పాండ్ అయి కేసు తీసుకున్నారని ఆవేదనగా తెలిపాడుఅదే గ్రామంలో మరో బాధితుడు న్యాలకంటి సతీశ్ గతేడాది డిసెంబర్ 9న అదే తీరున లింక్ ఓపెన్ చేసిన వెంటనే రూ.96వేలు ఖాళీ చేశారని వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెల్లగా సరిగా స్పందించలేదని అన్నాడు. వెంటనే ఎస్పీ కార్యాలయంలోని పై అంతస్తులో ఉన్న సైబర్ క్రైం డిపార్ట్?మెంట్‌కు వెళ్లి పిర్యాదు చేయగా వారి సహకారంతో రూ.62 వేలు రికవరీ అయినట్లు తెలిపాడు. తెలియని వారికి సరైన గైడెన్స్ పోలీసులు ఇవ్వడం లేదని దీంతో అమాయకంగా మోసమోతున్న బాధితుల సంఖ్య పెరిగిపోతున్నదని తెలిపాడు. దుమాలలో మరికొంత మంది బాధితులు ఉండొచ్చని గ్రామస్థులు తెలిపారు.

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ జిలానీలగిరి, జూలై 15 :** మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందుకు చిన్న, చిన్న వ్యాపారాలను సాధనంగా ఎంచుకోవాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు నల్లగొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంక్‌లు చేయూత నిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని తెలిపారు. అంతేకాక ఎక్కువ మందికి ఉపాధి సైతం కల్పించవచ్చని చెప్పారు.ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ముద్రా లోన్లు, పీఎంఈజీపీ కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతి వృత్తులు, చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు, శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# బనకచర్లపై చర్చ అనుచితం ఏపీకి షాక్ ఇచ్చిన తెలంగాణ

**హైదరాబాద్:** పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. బనకచర్లపై చర్చించే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర మంత్రి సమక్షంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగిల్ ఎజెండా ఇచ్చిన విషయం తెలసిందే. ఈ నేపథ్యం బనకచర్ల అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎలాంటి అనుమతులు లేని బనకచర్లపై సీఎంల సమావేశంలో చర్చించాల్సిన అవసరం లేదని పేర్కొంది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు, పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయ హోదాను అజెండాగా ప్రతిపాదించింది. ఇప్పటికే కృష్ణాపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు, నీటి కేటాయింపులు, గతంలో కేంద్రం ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు, డిండి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా



గుర్తించడం, తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించిన ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీల నీటి కేటాయింపుతో పాటు ఏబీఐపీ సాయం, ఇచ్చంపల్లి వద్ద 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలతో ఇప్పటికే ఎజెండాను పంపించింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల ఎజెండాపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం ఉదయం కేంద్రానికి మరో లేఖ రాసింది. బుధవారం జరుగనున్న సమావేశంలో బనకచర్లపై చర్చించాల్సిన అవసరం లేదని అందులో స్పష్టం చేసింది. బనకచర్లపై జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, ఈఏసీ తీవ్ర అభ్యంతరాలు తెలిపాయని, ఇప్పటివరకు ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవంటూ పూర్తి వివరాలను లేఖలో ప్రస్తావించింది. అందుకే చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పులన్నీ ఉల్లంఘించే బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించాల్సిన అవసరం లేదని ఉటంకించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని వెల్లడించింది. ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని పేర్కొంది.

# సీనియర్లు ఉన్నా అశోక్ గజపతి రాజు వైపే మొగ్గు



**విజయనగరం :** ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీలో ఎందరో సీనియర్లు ఉన్నప్పటికీ.. గవర్నర్ పదవికి అశోక్ గజపతిరాజు వైపే మొగ్గు చూపింది అధిష్టానం.. సీనియర్లు ఎంతమంది ఉన్నా అశోక్ గజపతి రాజుకి గవర్నర్ పదవి దక్కడం పై పాలిటిక్స్ లో సర్వత్రా చర్చ నడుస్తోంది. అశోక్ గజపతి రాజు వైపు ఎన్డీఏ ప్రభుత్వం మొగ్గు చూపడానికి కారణా లేంటి? అసలు అశోక్ గజపతిరాజు ఎవరు?.. అంటే అశోక్ గజపతి రాజు భారతదేశ సంస్థానాల్లోనే అత్యంత గౌరవం పొందిన గజపతిరాజుల సంస్థాన వారసులు. అశోక్ గజపతి తండ్రి పివిజి రాజు చివరి పట్టాభిషిక్తుడు. రాజ్యాంగం ఏర్పడిన తర్వాత పీవీజీ రాజు రాజకీయాల్లో కూడా రాణించారు. పివిజి రాజు కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఆయన రాజకీయ వారసుడే అశోక్ గజపతిరాజు. రాజకీయాల్లో అశోక్ టిడిపి అధినేత చంద్రబాబుకు సమకాలీకులు.. రాష్ట్ర, కేంద్ర మంత్రిగా పనిచేసిన అపార అనుభవం ఉంది.. రాజకీయాల్లో నీతిని జాయితీకి కేరాఫ్ అడ్రస్ నిలిచారు.. అంతటి ట్రాక్ రికార్డ్ ఉన్న ఆ పెద్దాయనకు ఇప్పుడు గవర్నర్ గిరి దక్కింది. అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి దక్కడం పై అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈయన టిడిపి సీనియర్ నేత. పార్టీలో నెంబర్ టూ గా వ్యవహరించిన అశోక్ గజపతిరాజు ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా విజయనగరం నుండి ఎన్నికయ్యారు. కీలక రాష్ట్ర మంత్రి పదవులతో పాటు 2014 మోదీ కేబినెట్ లో కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఈయన ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వన్నెతెచ్చిన నేత. 2024 ఎన్నికల్లో అనారోగ్య కారణాలతో ప్రత్యక్ష ఎన్నికలకు దూరమయ్యారు. అప్పటి నుంచి అతని సీనియారిటీ, సిన్సియారిటి నేపథ్యంలో తప్పకుండా కీలక పదవి దక్కనుందనే వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. పార్టీతో పాటు పార్టీ అధినేత చంద్రబాబు సంక్షోభంలో ఉన్న ప్రతిసారి చంద్రబాబుకు వెన్నుదన్నుగా నిలబడ్డ నేతగా పేరున్న అశోక్ గజపతి కి దక్కనున్న ఆ కీలక పదవి ఎంటా అని సర్వత్రా చర్చ జోరుగా సాగింది. అశోక్ గజపతి రాజుకి ఆయన లెగసి కి తగ్గట్టు పదవి దక్కుతుందని, అందులోనూ గవర్నర్ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే టాక్.. ఎన్నికలు జరిగిన నాటి నుండి కార్యకర్తల్లో జోరుగానే సాగింది. అదే విషయం తొలిసారి టీవీ9 కూడా చెప్పింది. మోడీ ప్రధానిగా ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా పనిచేసిన అశోక్ గజపతి అంటే.. ఆయనకు కూడా అపారమైన అభిమానం ఉంది. ఎంతో సింపుల్ గా ఉండే అశోక్ కి పదవుల పై ఎప్పుడూ ఆపేక్ష లేదు. రాష్ట్ర మంత్రిగా పనిచేసినా, కేంద్ర మంత్రిగా పనిచేసినా ఎప్పుడూ ఆయన నోరు మెదిపి నాకు ఈ పదవి కావాలని ఎప్పుడూ అడగలేదు. పదవులు నేరుగా ఆయన వద్దకే వచ్చేవి. ఇప్పుడు అదే జరిగింది గవర్నర్ పై ఎన్నో ఊహాగానాలు ఉన్నా.. ఆయన మాత్రం ఎవరినీ నోరు తెరిచి అడగలేదు. కానీ గోవా గవర్నర్ గా నియమించినట్లు సడన్ గా రాష్ట్రపతి భవన్ నుండి ప్రకటన విడుదల అయ్యింది. అశోక్ గజపతిరాజు 1978లో తొలిసారి జనతా పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం ఎన్టీఆర్ పిలుపు మేరకు టీడీపీలో చేరి 1983 నుండి 2004 అసెంబ్లీ ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికలు మినహా ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా గెలుస్తూనే వచ్చారు. టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, అశోక్ గజపతిరాజు ఇద్దరు ఒకేసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2014లో తొలిసారి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన అశోక్ గజపతిరాజు ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా పనిచేసే తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. అనేక వినూత్న సంస్కరణలతో బ్రాండ్ క్రియేట్ చేసుకోగలిగారు. అయితే 2019 వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డారు. వ్యక్తిగతంగా కూడా ఎప్పుడు లేని విధంగా అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వంలోనే మాన్సాస్ ఛైర్మన్ గా ఉన్న అశోక్ గజపతిరాజును తొలగించి ఆయన సోదరుడు ఆనంద గజపతిరాజు మొదటి భార్య కుమార్తె అయిన సంచయిత గజపతి రాజును మాన్సాస్ ఛైర్మన్ గా నియమించింది ఏపీ ప్రభుత్వం. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాలతో తిరిగి మాన్సాస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత కూడా అనుకోని పరిస్థితుల్లో అనేక కేసులు అశోక్ గజపతిరాజు పై నమోదయ్యాయి. అలా ఎప్పుడు లేని విధంగా డెబ్బై ఐదు సంవత్సరాల వయసులో అశోక్ గజపతిరాజు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఏ రోజు పక్కచూపులు చూడకుండా పార్టీ పట్ల, చంద్రబాబు పట్ల అశోక్ చూపిన అభిమానానికి పార్టీ ఇచ్చిన అరుదైన గౌరవంగా ఆయన అభిమానులు భావిస్తున్నారు..

# తాడిపత్రిలో హైటెన్షన్. వెనక్కి తగ్గిన పెద్దారెడ్డి

తాడిపత్రి (జులై 15): తాడిపత్రిలో మరోసారి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మరోసారి తాడిపత్రి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో కూటమి సర్కార్ ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని అక్కడి వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు తనకు అనుమతి ఇవ్వాలని ఆయన పోలీసులను కోరారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిసైతం ఆ జిల్లా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి లేఖ రాశారు. కాగా గతంలో పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చిన క్రమంలో శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు ఆయన్ను వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. మీ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోండి..!కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసులు షాక్ ఇచ్చారు. తాడిపత్రికి రావొద్దని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి నోటీసులు అందించారు. ఇవాళ తాడిపత్రిలో మంత్రుల ప్రోగ్రాం ఉందని.. శాంతిభద్రతల సమస్య పెద్దారెడ్డి



తాడిపత్రికతలెత్తుతుందనే నేపథ్యంలో వైసీపీ నేతలు తమ సమావేశాన్ని వాయిదా వేసుకోవాలని పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈనెల 18 లేదా ఆ తర్వాత కార్యక్రమం నిర్వహించుకోవచ్చని సూచించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో చేసేది ఏమి లేక వెనక్కి తగ్గారు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి. ఈరోజు తాడిపత్రిలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. ఈ నెల 18న ఈ కార్యక్రమాన్ని జరుపుతామని అన్నారు. తాడిపత్రికి జేసీ..!తాడిపత్రిలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి , వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య వైరం రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. వారిద్దరి మధ్య పచ్చ గడ్డి వేస్తే అంటుకునే విధంగా ఉంది. కాగా ఈరోజు కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నారు అన్న సమాచారాన్ని విహార యాత్రలో ఉన్న జేసీ ప్రభాకర్ రెడ్డికి అక్కడి టీడీపీ కార్యకర్తలు సమాచారం ఇచ్చారు. వెంటనే అలర్ట్ అయిన హుటాహుటిన ప్రత్యేక విమానంలో విహారయాత్ర నుంచి తాడిపత్రి బయలుదేరినట్లు సమాచారం. ఒకవేళ పెద్దారెడ్డి తన తాడిపత్రి పర్యటనను వాయిదా వేసుకొనిపోయుంటే అక్కడ ఉద్రిక్తతలు చోటుచేసుకుని ఉండేవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# విద్యార్థుల మధ్య ఘర్షణ ఒకరు మృతి

**విజయనగరం జిల్లా :** బొబ్బిలి ఓ ప్రైవేట్ పాఠశాలలో విషాదం చోటు చేసుకుంది. విద్యార్థుల మధ్య తలెత్తిన చిన్నపాటి వివాదం ఓ విద్యార్థి మృతికి దారి తీసింది. రావువారి వీధికి చెందిన సుందరాడ సంతోష్, విజయల కుమారుడు కార్తికేయ.. అభ్యుదయ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అలాగే.. గున్నతోట వలసకి చెందిన మరో విద్యార్థి కూడా అదే స్కూల్ లో చదువుతున్నాడు. కార్తికేయ మరో విద్యార్థి తరచూ చిన్న చిన్న వాగ్వాదాలకు దిగుతుంటారు. ఈ క్రమంలోనే స్కూల్ వద్ద క్రికెట్ ఆడుతుండగా కార్తికేయకు, మరో విద్యార్థికి మధ్య వివాదం తలెత్తింది. ఆ వివాదం రెండు రోజుల పాటు సాగింది. స్కూల్ లో ఒకరికి ఒకరు మాటలతో అవమానించుకోవడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే స్కూల్ లో మరోసారి ఘర్షణ పడ్డారు. నీకు దమ్ముంటే సాయంత్రం స్కూల్ వదిలేసిన తరువాత



రాజా గారి కోట ప్రాంగణంలోకి రా నీ సంగతి తెలుస్తా అని కార్తికేయకు మరో విద్యార్థి సవాల్ విసిరాడు. దీంతో ఆ విద్యార్థి సవాలు స్వీకరించిన కార్తికేయ పాఠశాల పూర్తయ్యాక రాజుల కోటకు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ ఎదురుపడ్డారు. చిన్నపాటి వాగ్వాదం తీవ్ర ఘర్షణగా మారింది. కోపంతో తోటి విద్యార్థి కార్తికేయ పై పిడిగుద్దులుతో దాడి చేశాడు. కార్తికేయ తల భాగంలో బలంగా గుద్దడంతో కార్తికేయ స్పృహతప్పి కుప్పకూలి పోయాడు. అక్కడే ఉన్నవారు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల మధ్య ఏర్పడుతున్న చిన్న చిన్న వాగ్వాదాలు చివరికి భౌతిక దాడులకు దారితీస్తున్నాయి. పిల్లల మానసిక స్థితిపై తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం దృష్టి పెట్టి సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే అవకాశం తలెత్తుతాయని అంటున్నారు వైద్యులు..

# చివరి క్షణంలో నిమిష ప్రియ ఉరిశిక్ష వాయిదా



**కేరళ :** మరికొన్ని గంటల్లో ఉరికంబం ఎక్కాల్సిన కేరళ నర్స్ నిమిష ప్రియకు ఊరట లభించింది. బుధవారం(జులై 16) అమలు కావాల్సిన ఆమె ఉరిశిక్షను యెమెన్ ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.'ఈ కేసులో బాధితురాలికి సాయం చేసేందుకు భారత్? ప్రభుత్వం మొదటి నుంచి తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. నిమిష, బాధిత కుటుంబాల మధ్య పరస్పర అంగీకరానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా మరింత సమయం ఇవ్వాలని కోరాం. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయి. మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారు' అని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరపుతున్నారు. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. కుటుంబం సిద్ధంగా ఉంది. ఇందుకు వారు అంగీకరిస్తే నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. అసలేమిటీ కేసుకేరళ పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష నర్సు కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. 2011లో థామస్‌ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకొన్నారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొన్నారు. వారు అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. కొన్నేళ్ల తర్వాత ఆమె భర్త, కుమార్తె కేరళకు వచ్చేశారు. నిమిష యెమెన్‌లోనే ఉంటూ సెంటర్‌ను కొనసాగించారు. ఈ సమయంలో మెహది- నిమిష ప్రియను తన భార్యగా పేర్కొంటూ వేధింపులకు గురిచేస్తూ ఆమె పాస్‌పోర్టు లాక్కొన్నాడు. అతడిపై 2016లో ప్రియ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోయేసరికి, 2017లో మెహదికి మత్తు మందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని ఆమె భావించింది. మోతాదు ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పడేసింది. అక్కడి నుంచి సౌదీకి పారిపోతుండగా ఆమెను అరెస్టు చేశారు. ఈ కేసులో 2020లో ఆమె ఉరిశిక్ష విధించగా, 2023లో చివరి అప్పీల్‌ను యెమెన్ ప్రభుత్వం తిరస్కరించింది. ప్రస్తుతం నిమిష ప్రియ యెమెన్ రాజధానిలోని సనా జైలులో ఉంది.

# తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.

## అక్టోబర్ నెల ఆర్జిత సేవా టికెట్ల షెడ్యూల్ వచ్చేసింది



**తిరుమల :** శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం శుభవార్త చెప్పింది. అక్టోబర్ నెలకు సంబంధించిన ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలకు సంబంధించిన టికెట్లకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన అక్టోబర్ నెల కోటాను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఆయా సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జులై 21న ఉదయం 10 గంటల వరకు భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని చెప్పింది. లాటరీలో టికెట్లు పొందిన భక్తులు ఈ నెల 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12గంటల్లోగా డబ్బులు చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని పేర్కొంది. 22న ఆర్జిత సేవా టికెట్లు రిలీజ్‌శ్రీవారి కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, వార్షిక పుష్పయాగం టికెట్లను 22న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. అలాగే, అదే రోజున వర్చువల్ సేవలు, దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు పేర్కొంది. అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు చెప్పింది. శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను జూలై 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల పేర్కొంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల 23న మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది24న ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు రిలీజ్..ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు దేవస్థానం పేర్కొంది. ఇక తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను జూలై 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో రిలీజ్ చేస్తామని చెప్పింది. వెబ్‌సైట్‌లోనే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని దేవస్థానం కోరింది.

# కేఎల్ రావు తెలుగువారు కావడం

## గర్వకారణం: మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జులై 15:** ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు. ప్రఖ్యాత ఇంజినీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి మంత్రి నిమ్మల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరవుతో వచ్చే దుర్భిక్ష పరిస్థితులు పారద్రోలాలంటే నదుల అనుసందానమే మార్గమని స్పష్టం చేశారు. కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, హిరాకుడ్ సహా దేశంలో అత్యంత భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కేఎల్ రావు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రఖ్యాత ఇంజినీర్ కేఎల్ రావు తెలుగువారు కావడం గర్వకారణమని కొనియాడారు. ఏటా 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి పోకుండా పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నిర్మిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. ప్రశ్నార్థకమైన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని అన్నారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టిసీమ కాదు.. వట్టిసీమ అని గతంలో శాసనసభలో జగన్ అవహేళన చేశారని.. చంద్రబాబు కృషి పట్టుదలతో పట్టిసీమ పూర్తి చేయడంతో కృష్ణాడెల్టా సస్యశ్యామలం అవుతోందని వెల్లడించారు. ఈ ఏడాది కృష్ణా డెల్టా లో ఆశించినంతగా కురవలేదన్నారు.

# తిరుమలలో వైభవంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం ఆణివార ఆస్థానం జరుగనున్నది. ఈ క్రమంలో మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో సీహెచ్ వెంకటయ్య చౌదరిలతో కలిసి ఈవో జె శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం రోజున కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడిగినట్లు వివరించారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ కుమార్, శాంతా రామ్, సదా శివరావు, జంగా కృష్ణ మూర్తి, జానకి దేవి, మహేందర్ రెడ్డి, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్సీపై కేసు నమోదు




**ఎన్టీఆర్ జిల్లా :** ఏపీలో గత కొన్ని రోజులుగా అధికార పార్టీని టార్గెట్ చేస్తూ వైసీపీనేతలు ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించే విధంగా వ్యాఖ్యలు చేస్తూ వైసీపీ నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. ఈ క్రమంలో ప్రజలను రెచ్చగొట్టేలా చేసిన ఓ వైసీపీ నాయకుడికి ఊహించని షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌పై ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పోలిస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈనెల 13న వైసీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా రప్ప రప్ప అంటూ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆవేశ ప్రసంగాలు చేశారని అక్కడి టీడీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# కుండపోత వర్షాలు 12 మంది మృతి. నిలిచిపోయిన రైళ్లు



**రాజస్థాన్ :** ఉత్తరాది రాష్ట్రం రాజస్థాన్‌ను కుండపోత వర్షాలుఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కోటా సహా పలు జిల్లాల్లో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కోటా, పాలి, జాలోర్ ధోల్పూర్ జిల్లాల్లో ఈ వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలవల్ల చోటుచేసుకున్న వేర్వేరు ఘటనల్లో మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోయారు.లోతట్టు ప్రాంతాల్లో ట్రాక్‌లపై వరదనీరు నిలవడంవల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జోధ్‌పూర్ జిల్లాలో కరెంట్ షాక్ తగిలి వేర్వేరు ఘటనల్లో ఒక రైతు, ఒక ఎలక్ట్రిసిటీ లైన్‌మాన్ ప్రాణాలు కోల్పోయారు. పాలీ జిల్లాలో భారీ వర్షాలవల్ల నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దాంతో మంగళవారం జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.జాలోర్, జోధ్‌పూర్ జిల్లాల్లో ట్రాక్‌లపై వరదనీరు నిలువడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు రైళ్ల వేళల్లో మార్పులు చేశారు. కోటా జిల్లాలో చంబల్ రివర్ ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చంబల్ నదిలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు జాలర్లు ప్రవాహంలో కొట్టుకుపోయారు.రాన్‌పూర్‌లో స్కూటీపై వెళ్తున్న ఓ విద్యార్థిని రోడ్డుపైకి వచ్చిన వరదలో జారిపడి కొంతదూరం కొట్టుకుపోయింది. ఎస్డీఆర్ఎఫ్ బలగాలు ఆమెను బయటికి తీసుకొచ్చినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు. ధోల్‌పూర్ జిల్లాలోని నారిపుర, సంత్‌నగర్ ఏరియాల్లో వరద ప్రవాహానికి రోడ్లు తెగిపోయాయి. ఇద్దరు బైకర్‌లు ప్రవాహంలో కొట్టుకుపోయారు.

# స్కూటర్‌తో పాటు బావిలో దొరికిన మిస్సైన బ్యాంకు ఉద్యోగి బాడీ



**పాట్నా:** బీహార్‌లో మిస్సైన బ్యాంకు ఉద్యోగి మృతదేహం ఓ బావిలో దొరికింది. నీళ్లు లేని బావిలో అతను పడ్డాడు. అతని స్కూటర్ కూడా ఆ బావిలోనే ఉంది. పాట్నాలోని బియుర్ ఏరియాలో ఈ ఘటన జరిగింది. అభిషేక్ వరుణ్ అనే వ్యక్తి ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేసేవాడు. అయితే జూలై 13వ తేదీన అతను అదృశ్యం అయ్యాడు. కనిపించకుండాపోయిన రాత్రి తన కుటుంబంతో కలిసి వరుణ్ ఓ ఫంక్షన్‌కు హాజరయ్యాడు.ఫంక్షన్ ముగిసిన తర్వాత ఇంట్లో వాళ్లను వెళ్లిపోమన్నాడు. అతను మాత్రం ఆ వేడుక వద్దే ఉన్నాడు. ఇక తెల్లవారుజామున 3 గంటల సమయంలో వరుణ్ భార్యకు ఫోన్ వచ్చిందని, తనకు యాక్సిడెంట్ అయినట్లు అతను చెప్పాడని ఎస్డీపీవో పుల్వారి సుశీల్ కుమార్ తెలిపారు. తన స్కూటర్ తనపై పడిందని, తన చుట్టూ గోడలు ఉన్నాయని భార్యకు అతను చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.ఆ తర్వాత ఫోన్ కాల్‌లో అతను చిక్కకుండాపోయాడు. అతని భార్య పోలీసులకు మిస్సైనట్లు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఉదయం పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఎందు వల్ల అతను మరణించి ఉంటాడో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు పంపారు. కేసులో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

# కేరళలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కలకలం 26కు పెరిగిన మృతుల సంఖ్య



**కేరళ:** లో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గడిచిన వారం రోజులలో ఈ వ్యాధి బారినపడి 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఈ ఏడాది ఇప్పటివరకు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బారినపడి మరణించిన వారి సంఖ్య 26కు పెరిగింది. కేరళ ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.కేరళలోని మొత్తం 35 జిల్లాలకుగాను 33 జిల్లాలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ ప్రభావం చూపుతోంది. కేవలం దిమా హసావో, హెయిలకండి జిల్లాల్లో మాత్రమే ఆ వ్యాధి ప్రభావం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కేరళ ప్రభుత్వం అన్ని జిల్లాల ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. దేశంలోని మొత్తం జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులలో ఒక్క కేరళలోనే 50 శాతం ఉన్నాయని తెలిపింది.ప్రస్తుతం రాష్ట్రంలో 300 జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులు ఉన్నాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ వ్యాధి 10 లోపు పిల్లలపై, 60 ఏళ్ల పైబడిన వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

# డ్రాగన్ క్యాప్సూల్ నుంచి బయటకొచ్చిన శుభాన్షు శుక్లా.



**న్యూఢిల్లీ:** భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణం ముగిసింది. దాదాపు 18 రోజులపాటూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపిన శుభాన్షు బృందం ఇవాళ క్షేమంగా భూమికి చేరుకున్న విషయం తెలిసిందే. వీరు ప్రయాణిస్తున్న స్పేస్‌క్రాఫ్ట్ ఇవాళ మధ్యాహ్నం 3:01 గంటల సమయంలో అమెరికా కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండ్ అయ్యింది. అనంతరం అక్కడే ఉన్న సిబ్బంది వారి వద్దకు చేరుకొని నౌకలోకి తీసుకొచ్చారు.తాజాగా గ్రూప్ కెప్టెన్ శుభాన్షు డ్రాగన్ క్యాప్సూల్ నుంచి బయటకు వచ్చారు. దాదాపు 18 రోజుల తర్వాత గురుత్వాకర్షణను అనుభవించారు. ఇందుకు సంబంధించిన తొలి ఫొటో బయటకు వచ్చింది. వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరడంతో యాక్సియమ్-4 మిషన్ విజయవంతమైంది. ఇక భూమికి చేరుకున్న వ్యోమగాములు ఏడు రోజుల పాటూ క్వారంటైన్‌లో ఉండనున్నారు. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారు.శుభాన్షు రికార్డు..యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా శుభాన్షు శుక్లాతోపాటు నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వస్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే. తిరుగు ప్రయాణం నేపథ్యంలో ఆదివారం అంతరిక్ష కేంద్రంలో ఫేర్‌వెల్ సెర్మనీ జరిపారు.

# సొంత బలంతోనే అధికారంలోకి వస్తాం

**- అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఈపీఎస్ ధీమా**




**చెన్నై:** బీజేపీ తదితర పార్టీల కలయికతో ఏర్పడిన పొత్తు పటిష్టమని, సొంత బలంతోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని మాజీముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) మరోమారు ధీమా వ్యక్తంచేశారు. సేలం అసెంబ్లీ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ప్రారంభించిన ఈపీఎస్ అక్కడినుంచి ఎన్నికల ప్రచారానికి బయలుదేరారు.ఈ సందర్భంగా ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ, అన్నాడీఎంకే కూటమి ఏకాభిప్రాయంతో దృఢంగా, విజయం సాధిస్తామన్న నమ్మకంతో ఉందని, అందువల్ల 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి ఘన విజయం సాధించి తీరుతుందని అన్నాడీఎం సొంత బలంతోనే అధికార పీఠమెక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ నెల 7వ తేదీ 'మక్కళై కాప్పోం-తమిళగత్తై మీట్పోం' పేరిట చేపట్టిన ఎన్నికల ప్రచార పయనంలో తాను ఇప్పటివరకు పర్యటించిన నియోజకవర్గంలో ప్రజలు తనను ఆహ్వానించిన తీరు, మద్దతు కొత్త ఉత్సాహం, ఉత్తేజాన్ని కలిగించిందని, అధికార డీఎంకేను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధమైనట్లు స్పష్టమైందన్నారు. మంగళవారం ప్రారంభించిన్న 'ఉంగల్ ఉడన్ స్టాలిన్' పథకం హాస్యాస్పదంగా ఉందని,ప్రజలను, ముఖ్యంగా మహిళలను మభ్యపెట్టేందుకు డీఎంకే కొత్త నాటకానికి తెరతీయనుందని ఈపీఎస్ విమర్శించారు. అదేవిధంగా నాలుగేళ్ళకు పైగా అధికారంలో కొనసాగుతున్న డీఎంకే ప్రభుత్వ తరుపున పథకాలను సక్రమంగా ప్రజలకు చేర్చలేదని, అందువల్లే సమాచారశాఖలో నలుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించిందని ఎద్దేవా చేశారు. అన్నాడీఎంకే ప్రభుత్వం వచ్చాక అన్నిశాఖల్లో జరిగిన డీఎంకే అవినీతిపై విచారణ జరుపుతామని ఈపీఎస్ తెలిపారు.

# ఒంటిపై పెట్రోల్ పోసుకొని కళాశాల విద్యార్థిని ఆత్మహత్య ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ఒడిశా సీఎం




**ఒడిశా:** ఒడిశా లోని బాలాసోర్ లో బీఈడీ విద్యార్థిని ఆత్మహత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ తీవ్రంగా స్పందించారు. యువతి మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అంతేకాదు లైంగిక వేధింపుల ఘటనపై సరైన దర్యాప్తు జరపాలని సీఎం మాఝీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మరోవైపు విద్యార్థిని మృతిపట్ల ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు కూడా విచారం వ్యక్తం చేశారు.20 ఏండ్ల బాధిత యువతి బాలాసోర్‌లోని ఫకీర్ మోహన్ అటానమస్ కాలేజీలో బీఈడీ చదువుతున్నది. ఆమెను తన లైంగిక వాంఛలు తీర్చాలంటూ హెచ్‌వోడీ సమీర్ కుమార్ సాహూ కొన్ని రోజులుగా వేధిస్తున్నాడు. దీనిపై బాధితురాలు ఈ నెల 1న అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు కూడా చేసింది. దీనిపై వారం రోజుల్లో చర్యలు తీసుకుంటారని ఆమె ఆశించింది. అయితే కమిటీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు, మిగతా విద్యార్థులు శనివారం (ఈనెల 12న) కాలేజీ గేట్ ముందు ఆందోళన నిర్వహించారు.హఠాత్తుగా బాధిత మహిళ.. ప్రిన్సిపల్ కార్యాలయం వద్దకు పరుగున వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. ఆమెను రక్షించడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి గాయపడ్డాడు. తోటి విద్యార్థులు వారిని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. అయితే బాధితురాలి శరీరం 95 శాతం గాయపడటంతో మూడు రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆమె సోమవారం రాత్రి 11.46 గంటలకు మరణించింది.ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అది ముమ్మాటికీ బీజేపీ సిస్టమ్‌చేసిన హత్య అని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఢిల్లీలోని ఓ కళాశాల, పాఠశాలకు బాంబు బెదిరింపులు అప్రమత్తమైన పోలీసులు



**ఢిల్లీ :** దేశరాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నిన్న రెండు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఓ కళాశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి.ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన సెయింట్ స్టీఫెన్స్ కళాశాలకు మంగళవారం ఉదయం ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. అదేవిధంగా ద్వారక ప్రాంతంలోని సెయింట్ థామస్ పాఠశాలకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చినట్లు ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. అప్రమత్తమైన కళాశాల, పాఠశాల యాజమాన్యాలు ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులను ఖాళీ చేయించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు.రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక శాఖ బృందం, ప్రత్యేక సిబ్బంది సహా ఎమర్జెన్సీ సర్వీసెస్ టీమ్‌లు హుటాహుటిన ఆ రెండు ప్రదేశాలకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఇప్పటి వరకూ ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా, సోమవారం కూడా ఢిల్లీలోని రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని చాణక్యపురి గల నేవీ స్కూల్ ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆయా పాఠశాలల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అదంతా బూటకపు బెదిరింపులుగా తేల్చారు. ఇలా వరుస బెదిరింపులతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అంతరిక్షంలో హెయిర్ కటింగ్ చేయించుకున్న శుభాన్షు శుక్లా



**న్యూఢిల్లీ:** భారరహిత స్థితిలో హెయిర్ కటింగ్ చేసుకున్న తొలి భారతీయుడిగా వ్యోమగామి శుభాన్షు శుకా రికార్డు క్రియేట్ చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అతను తాజాగా క్షౌరం చేయించుకున్నాడు. ప్రస్తుతం డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో భూమికి తిరుగు ప్రయాణమైన ఆయన మరికొన్ని గంటల్లో నేలపై దిగనున్నారు. అయితే స్పేస్ స్టేషన్‌లో ఉన్న ఆస్ట్రోనాట్ నికోల్ ఆయర్స్.. గ్రూపు కెప్టెన్ శుక్లాకు హెయిర్ కటింగ్ చేశారు. చాన్నాళ్లు క్వారెంటైన్‌లో ఉన్న ఆ వ్యోమగాములకు హెయిర్ కటింగ్ చాలా అవసరమైందని నికోల్ తెలిపారు. భూమికి వెళ్లిన తర్వాత ఎలా తాను హెయిర్ కటింగ్ బిజినెస్ పెట్టుకోవచ్చు అన్న విషయంపై జోకులు చేసుకున్నట్లు ఆమె చెప్పారు.అమెరికా వైమానిక దళంలో ఆయర్స్ మేజర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆమె 122 రోజుల నుంచి అంతరిక్షంలో ఉంటోంది. సుమారు ఆరు గంటల పాటు ఆమె స్పేస్‌వాక్ నిర్వహించారు. హెయిర్ కటింగ్ బిజినెస్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లడానికి ముందు శుభాన్షు శుక్లా 30 రోజుల పాటు కెన్నడీ స్పేస్ సెంటర్‌లో క్వారెంటైన్‌లో ఉన్నారు. పలుమార్లు శుక్లా నాసా ప్రయాణం వాయిదా పడిన విషయం తెలిసిందే. స్పేస్ స్టేషన్‌లో కటింగ్ చేయించుకున్న శుక్లా అక్కడ స్నానం చేయలేదు. ఆ ల్యాబ్‌లో హాట్ లేదా కోల్డ్ వాటర్ అందుబాటులో ఉండదు. పచ్చి టవల్స్‌తోనే వ్యోమగాములు తమను తాము శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది. ఐఎస్ఎస్ చేరుకున్న సమయంలో శుక్లాకు కొద్దిగా గడ్డం ఉండేది. కానీ ఇప్పుడు అతను గడ్డం గీయించుకుని శుభ్రం కనిపిస్తున్నాడు. స్పేస్ స్టేషన్‌లో షావర్స్ కానీ, బాత్‌టబ్‌లు కానీ, స్పాలు కానీ లేవని, టవల్‌కు కొంత నీరు, సబ్బు పెట్టి.. శరీరాన్ని శుభ్రం చేసుకుంటామని ఆస్ట్రోనాట్ థామస్ పీస్క్వెట్ తెలిపారు.

# చైనాతో సరిహద్దు సమస్యలపై పార్లమెంట్ లో డిబేట్ పెట్టాల్సిందే: కాంగ్రెస్



**ఢిల్లీ :** 1962 చైనా దురాక్రమణ గురించి పార్లమెంట్?లో చర్చించినప్పుడు, ప్రస్తుతం ఇరుదేశాల మధ్య ఉన్న సరిహద్దు సమస్యలపై కూడా ఎందుకు చర్చించకూడదని కాంగ్రెస్ పార్టీ మోదీ సర్కార్ ను సూటిగా ప్రశ్నించింది. ప్రధాని నరేంద్ర మోదీ రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో చైనా సరిహద్దు వివాదాలపై చర్చకు అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొంది'ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ప్రముఖ ఉత్పాదక శక్తిగా చైనా ఎదుగింది. ఇలాంటి తరుణంలో చైనా నుంచి ఎదురయ్యే క్లిష్టమైన ఆర్థిక, భద్రతాపరమైన సవాళ్లపై జాతీయ ఏకాభిప్రాయాన్ని సాధించడం అత్యవసరమని' కాంగ్రెస్ పేర్కొంది.పాక్‌కు మద్దతుగా నిలిచిన చైనామోదీ సర్కార్ చెప్పినట్లు ప్రస్తుతం భారత్?-చైనా సంబంధాలు బాగుంటే, మరి ఆపరేషన్ సిందూర్? సమయంలో పాక్?కు చైనా ఎందుకు సాయం చేసిందని కాంగ్రెస్ సూటిగా ప్రశ్నించింది.జులై 14న చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్? జైశంకర్? సమావేశం అయ్యారు. ఆ సందర్భంగా జైశంకర్? కీలక వ్యాఖ్యలు చేశారు. "గత అక్టోబర్?లో కజాన్?లో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్? మధ్య సమావేశం జరిగిన తరువాత ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా మెరుగుపడుతున్నాయి. ఇది ఇరుదేశాలకు పరస్పర ప్రయోజనకర ఫలితాలను అందిస్తుంది" అని ఆయన చెప్పారు.అయితే మోదీ, జిన్ పింగ్ భేటీ తరువాత జరిగిన ఇటీవలి పరిణామాలు గురించి జైశంకర్‌కు గుర్తు చేయాలి. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా తన సంపూర్ణ మద్దతు ఇచ్చింది. పాక్?కు జే-10సీ ఫైటం పీఎల-15ఈ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులు, వివిధ రకాల డ్రోన్?లను ఇచ్చింది. అంతేకాదు రియల్ టైమ్ వార్ అప్డేట్స్ కూడా పాకిస్థాన్?కు అందించింది. కచ్చితంగా చెప్పాలంటే, చైనా తన ఆయుధ వ్యవస్థల పరీక్షించుకునే క్షేత్రంగా పాక్?ను వాడుకుంది."- జైరాం రమేశ్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్?ఛార్జ్? కమ్యూనికేషన్స్"ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా, పాకిస్థాన్?కు భారత సైనిక కార్యకలాపాలపై లైవ్ ఇన్?పుట్స్ ఇచ్చిందని మన డిప్యూటీ చీఫ్ ఆర్మీ స్టాఫ్? లెఫ్టినెంట్? జనరల్ రాహుల్ ఆర్ సింగ్ చెప్పారు" మరి దీని గురించి ఏమంటారు అని జైరాం రమేశ్ ప్రశ్నించారు.త్వరలో పాకిస్థానకు చైనా యుద్ధ విమానాలుత్వరలో దిగుమతులపై ఆధారపడి ఉన్నాయని, అలాగే చైనాతో భారత వాణిజ్య లోటు మునుపెన్నడూ లేనంతగా రికార్డ్ స్థాయిలో 99.2 బిలియన్ డార్లకు చేరుకుందని ఆయన అన్నారు.'భారత్‌లోని ఫాక్స్?కాన్? ఫెసిలిటీ నుంచి వందలాది మంది చైనా కార్మికులు వైదొలిగారు. అందువల్ల చైనాకు పోటీగా యాపిల్? స్మార్ట్?ఫోన్ సరఫరదారుగా మారడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు పెద్ద అడ్డంగి ఏర్పడింది' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.'ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైరాం రమేశ్? భారత ప్రజలను విశ్వాసంలోకి తీసుకుని పార్లమెంట్?లో చైనా గురించి వివరణాత్మక చర్చకు అంగీకరిస్తారని మేము ఆశిస్తున్నాము' అని జైరాం రమేశ్ అన్నారు."1962 నవంబర్? నెలలో భారత్?పై చైనా దండయాత్ర గురించి పార్లమెంట్?లో చర్చిద్దామని మోదీ సర్కార్ అంటోంది. అలాగే ఇప్పుడు ఇరుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అవుతున్నాయని చెబుతోంది. కానీ వాస్తవానికి తూర్పు లద్దాఖ్?లో వాస్తవ నియంత్రణ రేఖపై మే 2020 స్థితిని ఇంకా పునరుద్ధరించలేదు. అందువల్ల ఈ విషయం గురించి ఇప్పుడు పార్లమెంట్?లో ఎందుకు చర్చించకూడదు" అని జైరాం రమేశ్ అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**మంత్రి కోమటి రెడ్డిని కోరిన ఎంపీ, ఎమ్మెల్యే**



**హైదరాబాద్:** ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో ఆర్ అండ్ బి పరిధిలోని పలు రోడ్లు అభివృద్ధి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి రాష్ట్ర సచివాలయంలో మంగళవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. పెరిగిన ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,డబుల్ రోడ్ నుండి ఫోర్ లేన్ రోడ్లుగా విస్తరణ చేపట్టాలని వారు మంత్రిని కోరారు. సుమారు 383 కోట్ల పనులకు సంబంధించిన ప్రపోజల్స్ ఈ సందర్భంగా మంత్రికి అందజేశారు. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో రోడ్ల విస్తరణకు సంబంధించి గతంలో హామీ ఇచ్చానని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సంబంధిత పనులు మంజూరు కు చర్యలు చేపడతామని తెలిపారు.

# ఘనస్వాగతం పలికిన కర్ణాటక కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు:** ఏఐసీసీ బీసీ సలహా మండలి సమావేశాలకు పాల్గొనేందుకు బెంగుళూరు వెళ్లిన టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,వాకిటి శ్రీహరి లకు బెంగుళూరు ఎయిర్పోర్ట్ లో కర్ణాటక కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు.




# తిరుమల శ్రీవారి దర్శనం అక్టోబర్ నెల కోటా విడుదల తేదీలివే!



**తిరుమల:** అక్టోబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి దర్శనం, గదుల కోటా విడుదల తేదీల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రకటించింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను జులై 19న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ-సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ లక్కీ డిప్ కోసం జులై 21వ తేదీ ఉదయం 10 గంటలకు వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ-సేవా టికెట్లు పొందిన భక్తులు జులై 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బు చెల్లిస్తే లక్కీడిప్ టికెట్ మంజూరు అవుతుంది.- కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, వార్షిక పుష్పయాగం టికెట్లు - జులై 22 ఉదయం 10 గంటలకు- వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన టికెట్లు - జులై 22 మధ్యాహ్నం 3 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు - జులై 23 ఉదయం 10 గంటలకు- శ్రీవాణి ట్రస్టు ఆన్‌లైన్ కోటా టికెట్లు - జులై 23 ఉదయం 11 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారి ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్లు - జులై 23 మధ్యాహ్నం 3 గంటలకు- రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు - జులై 24 ఉదయం 10 గంటలకు- తిరుమల, తిరుపతిలో గదుల బుకింగ్ - జులై 24 మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు- టీటీడీ వెబ్‌సైట్‌లో https://ttdevasthanams.ap.gov.in మాత్రమే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శనం టికెట్లు, గదులు బుక్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# వాణిజ్యపన్నుల శాఖలో ముగ్గురు అదనపు కమిషనర్లపై బదిలీవేటు

**హైదరాబాద్:** వాణిజ్య పన్నుల శాఖలో చాలాకాలంగా డివిజన్లు వదిలి వెళ్లని ముగ్గురు అదనపు కమిషనర్లపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. సికింద్రాబాద్ నుంచి వాసవీ జగన్నాథం,అబిడ్స్ నుంచి లావణ్య, మాదాపూర్ నుంచి గీతకు స్థానభ్రంశం కల్పించింది. వారి స్థానాల్లో ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కమిషనర్లుగా పదోన్నతులు పొందినా డివిజన్లు వదిలి వెళ్లడానికి ఈ ముగ్గురు ఒప్పుకోవట్లేదని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అబిడ్స్ అదనపు కమిషనర్ లావణ్య.. అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై మీడియాలో వచ్చిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. మంగళవారం ఉదయం నుంచి లావణ్యపై వచ్చిన ఫిర్యాదులు, ఈటీవీలో వచ్చిన కథనంపై స్పందించిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత.. అబిడ్స్ డివిజన్‌లో చోటు చేసుకున్న వ్యవహారంపై ఆరా తీయాలని అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు. దీంతో చాలా కాలంగా ఆయా డివిజన్లలో పాతుకుపోయిన ముగ్గురినీ కమిషనర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు బదిలీ చేశారు.




# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు



**హైదరాబాద్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ నుంచి పిలుపు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలని ఆయన్ను కోరింది. గురువారం లోపు జూబ్లీహిల్స్ పీఎస్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వాలని తీన్మార్ మల్లన్నకు సిట్ సూచించింది.

# 19న బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి వర్క్ షాప్

**హైదరాబాద్:** బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ఈ నెల 19న ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్‌లో నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభ సెషన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొం టుండగా.. లంచ్ తర్వాత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,ఆ తరువాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సాయంత్రం 4 గంటల నుండి కేటీఆర్ వర్క్‌షాప్‌లో పాల్గొంటారని తెలిపాయి. కేటీఆర్ విద్యార్థి నాయకులకు దిశానిర్దేశం చేస్తారు. వర్క్ షాప్ నేపథ్యంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గాదరి కిషోర్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కాగా.. ఈ నెల 21వ తేదీ తరువాత విద్యార్థి నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ అవుతారని సమాచారం. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు పోరాటాలపై వారికి దిశానిర్దేశం చేస్తారని తెలిసింది. తెలంగాణ భవన్ వేదికగా ఈ సమావేశం ఉంటుందని సమాచారం.



# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్ సంఘటనలు

**విద్యార్థుల మరణాలకు రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత**
**తన ఇంటి పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే చూస్తూ ఊరుకుంటారా?**
**రాష్ట్ర ప్రభుత్వమే విషం పెడుతుంటే ఇంకెవరికి చెప్పుకోవాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన**



**హైదరాబాద్:** తెలంగాణ గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సర కాలంలో వెయ్యికి పైగా ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు నమోదై, వేల మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై, 100 మందికి పైగా విద్యార్థులు మరణించడానికి రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. గురుకుల విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇన్ని విషాద సంఘటనలు జరిగిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక సమీక్ష కూడా చేయకపోవడం ఆయన నియంతృత్వ అమానవీయ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఒకటి, రెండుసార్లు జరిగితే పొరపాటు అనుకోవచ్చు కాని వెయ్యి సంఘటనలు వరుసగా జరిగి విద్యార్థులు పిట్టల్లా రాలుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు కేటీఆర్. ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రిగా కాకుండా కనీసం ఒక తండ్రిగా అయినా రేవంత్ రెడ్డి ఆలోచించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తన పిల్లలకు ఆహారం బదులు రాష్ట్ర ప్రభుత్వమే విషం పెడితే రేవంత్ రెడ్డి ఊరుకుంటారా అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్భర, దారుణ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి పిల్లలు ఉంటే ఆయన ఇలాగే చూసీ చూడనట్లు ఉంటారో లేదంటే చర్యలు తీసుకుంటారో చెప్పాలన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా దృష్టి పెట్టాలని ఇద్దరు పిల్లల తండ్రిగా విజ్ఞప్తి చేస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి గతంలో అన్నట్లు విద్యార్థుల మరణాలకు ఎవర్ని బాధ్యులు చేస్తారు? ఎవరెవరినీ ఉరితీస్తారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్, మరణాల అంశాన్ని గతంలో తమ పార్టీ తరపున ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చామని చెప్పారు. అయితే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతిసారి రాష్ట్ర మంత్రులు కంటి తుడుపు చర్యలతో పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఫుడ్ పాయిజనింగ్ తో విద్యార్థులు చనిపోతుంటే ప్రభుత్వం మాత్రం దాన్ని రాజకీయం చేసి సమస్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వదిలి గురుకుల హాస్టల్స్ లో జరుగుతున్న దారుణాలకు అడ్డుకట్టవేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరపున తమ పోరాటం కొనసాగిస్తామన్నారు.

# 42 శాతం బిసీ రిజర్వేషన్లు కేటాయించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం డిమాండ్**

**హైదరాబాద్:** స్థానికసంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం(బీసీపీఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో వక్తలు అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుంటే భూకంపం సృష్టించి మీ అధికారాన్ని లాక్కుంటామని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ , బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు లు అన్నారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, స్వామి గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై నిజంగా ప్రేమ, వారి అభివృద్ధి, సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని యాదవ్ డిమాండ్ చేశారు. కులగణన లెక్కలు తప్పులతడకగా ఉన్నాయి అని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై చట్టసభల్లో మాట్లాడటం లేదు. కేబినెట్‌లో పెట్టినా పబ్లిక్ డొమైన్‌లోకి రాలేదు అని ధ్వజమెత్తారు. హడావుడిగా అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపారు. ఇది బ్రహ్మపదార్థం అని నమ్మించడానికి ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ అని అన్నారు. ఆరు నూరైనా సరే సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలి. మేం ఎవరిని అడుక్కోవడం లేదు. బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అమలు చేయించాలి అని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుంటే భూకంపం సృష్టిస్తాం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బిసి లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది.ఇప్పుడు డిక్లరేషన్ అంటుంది... బిల్లు ఎందుకు ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు అమలు చేయకపోతే మీ అధికారాన్ని లాక్కుంటామని హెచ్చరించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ఒక బీసీ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో చెప్పించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అప్పుడు కాంగ్రెస్ నేతలు పెద్ద నాయకులతో చెప్పించారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరం అయితే కర్నాటక వెళ్లి సిద్ధ రామయ్యతో చర్చిస్తాం. నాడు 33 శాతం రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తే.. స్వప్న రెడ్డితో కేసు వేయించి కొట్టి వేయించారు. మేము నిరక్షరాస్యులం కాదన్నారు.. బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ గురించి తెలుసు. పక్క రాష్ట్రాల్లో రిజర్వేషన్లను న్యాయస్థానాలు కొట్టివేశాయి. మమ్మల్ని మోసం చేయాలని చూస్తే ఖబడ్దార్. మీ మాటలతో పిచ్చి వాల్లను, హౌలా గాళ్లను చేయకండి అని హెచ్చరించారు. కేబినెట్‌లో యాదవ్, గొల్ల కురుమలకు స్థానం లేదు. ఒక జీవోతో రిజర్వేషన్లు ఇస్తామనడం మోసం. అలా ఒక జీవోతో రిజర్వేషన్లు వచ్చేది ఉంటే ఇన్ని ఉద్యమాలు, గొడవలు ఎందుకు అవుతున్నాయి. 42 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పించకుంటే మిమ్మల్ని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లు జరుగుతున్నాయి. వాటికి బీసీ రిజర్వేషన్ల జీవో ఎందుకు ఇవ్వలేదు ప్రశ్నించారు. ఈ ధర్నాలో జస్టిస్ ఈశ్వరయ్య,ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, బాలరాజు గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# డిగ్రీలు కాదు... స్కిల్స్ అవసరం

**స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేయాలి**
**ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి.. ఆందోళన వద్దు**
**విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం**



**హైదరాబాద్:** ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంతో పాటు మనం కూడా మారాలి. కాలం చెల్లిన జ్ఞానాన్ని విడిచిపెట్టి, నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే సక్సెస్ మనల్ని వరిస్తుంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'లెర్న్, అన్ లెర్న్, రీ లెర్న్' అనేది ఇప్పుడు సక్సెస్ కు ఫార్ములా అని వివరించారు. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన "మన అమెరికా తెలుగు సంఘం(మాట) - టాస్క్ ఫ్రీ ఆన్ లైన్ ఐటీ ట్రైనింగ్" సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. 'ఒకప్పటిలా చేతిలో డిగ్రీ ఉంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. 50 శాతం మంది గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్ లేవని నాస్కామ్ గుర్తించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో కనీస అవగాహన ఉండటం లేదని తేల్చింది' అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగైపోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్లు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చింది' అని చెప్పారు. 'చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి' అని సూచించారు. 'లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి. అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది' అని వివరించారు. 'సాంప్రదాయబద్ధంగా కాకుండా వినూత్నంగా ఆలోచించండి. కొత్త ఆలోచనలకు మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. స్కిల్ కేపిటల్ ఆఫ్ గ్లోబ్ గా తెలంగాణను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్ వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలి. సమాజం కోసం కూడా ఆలోచించాలి' అని సూచించారు. మాట చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, విజయ్ భాస్కర్, నగేష్, కళ్యాణి, డా.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరిని సభను విజయవంతం చేయాలి

**నల్లగొండలో రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించిన డా.కాచం**





**నల్లగొండ:** ఆగస్టు 3న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే వైశ్య రాజకీయ రణ బేరి సభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ డాక్టర్.కాచం సత్యనారాయణ కోరారు. మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో రణభేరి కి సంబంధించిన పోస్టర్ ను ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ వైశ్య రాజకీయాలను బేరి సభ వైశ్యుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 3న తెలంగాణ జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా ఆర్యవైశ్యులు తరలివచ్చి సభను విజయవంతం చేసి,తమ సత్తా ఏంటో చూపించాలని కోరారు. ఒకప్పుడు వైశ్యుడు అని గర్వంగా చెప్పుకునే వారమని ఇప్పుడు వైశ్యుడు అంటేనే చిన్న చూపు చూస్తున్నారని,తమ ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం వైశ్యులు ముందుకు రావాలన్నారు.వైశ్యుల జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ డబ్ల్యూ ఎస్ వర్గీకరణ చేయాలని ,వైశ్య కమిషన్ స్థాపించాలని,కులగనన నివేదికలోని అగ్రవర్ణాల వివరాలు కులాల వారిగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవులు వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.వైశ్యులకు ఇరవై ఐదు శాతం సీట్లు కేటాయించాలని విదేశీ విద్యా సహాయ నిధి ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలని వైశ్య బందును ప్రారంభించాలని డిమాండ్ చేశారు, వైశ్యరాజకీయ రణభేరి సభలో పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కోరారు .జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా వైశ్యవికాస వేదిక చైర్మన్ డా.కాచం సత్యనారాయణ, గౌరవ సలహదారులు సలహదారులు కోటగిరి దైవాధీనం,బుక్కా ఈశ్వరయ్య, జిల్లా మహిళఅధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, అదనపు ప్రధాన కార్యదర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, యామ మురళి పట్టణ అధ్యక్షులు రేపాలబద్రాద్రిరాములు, ఓరుగంటి పరమేశ,నల్లగొండ శ్రీనివాస్, వీరెల్లి సతీష్, గుర్రం పూడ్ మండల అధ్యక్షులు చాణిక్య,కనగల్ మండల అధ్యక్షులు కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య, బికుమల్ల రవిందర్,జానయ్య,కాచం శేఖర్, సోమ చంద్రశేఖర్ కాసంశోభారాణి, తల్లం గిరి తదితరులు పాల్గొన్నారు.


# ముదిగొండ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్‌పై సస్పెన్షన్ వేటు

**దేవరకొండ:** నల్గొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈనెల 14న కలుషిత ఆహారం తిని 52 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.. పాఠశాల హెడ్‌మాస్టర్ ఎ.వేదాద్రిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలలోని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని, నలుగురు సిబ్బందిని బదిలీ చేశామని చెప్పారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. హెడ్‌మాస్టర్ తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, వంట చేసే సిబ్బందికి నాణ్యమైన భోజనం తయారీ పట్ల సరైన సూచనలు ఇవ్వలేదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట సిబ్బందికి తగిన సూచనలు చేయకపోవడం వల్లే విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధరించినట్లు చెప్పారు. క్రమశిక్షణ చర్యల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.



# బిసి రిజర్వేషన్లు...స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో




తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది.

# స్త్రీ జనోద్ధరణ పోరాట యోధురాలు

## - నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి



**కాకినాడ,జూలై15:** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తులో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.



# రైళ్లలో భద్రత ఎండమావేనా?

భారతీయ రైల్వే దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అని చెప్పవచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటైన భారతీయ రైల్వే కశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు మొత్తం 1,32,310 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దేశవ్యాప్తంగా 8,000కు పైగా రైల్వేస్టేషన్లు కలిగి ఉన్న మన రైల్వే వ్యవస్థ ద్వారా ప్రతి రోజూ సగటున 2.4 కోట్ల మంది ప్రయాణిస్తున్నారు. ఇంత పెద్ద వ్యవస్థ అయిన భారతీయ రైల్వే ఇటీవలి కాలంలో సాంకేతికంగా కొత్తపుంతలు తొక్కుతోంది. దేశంలోని వందలాది రైల్వేస్టేషన్లను విమానాశ్రయాల తరహాలో అభివృద్ధి చేయడంతోపాటు వందే భారత్ లాంటి హైస్పీడ్ రైళ్లను కూడా ప్రవేశపెడుతోంది. మరోవైపు ప్రమాదాల నివారణ కోసం కవచ్ వ్యవస్థను అన్ని రైళ్లలోనూ ప్రవేశపెడుతోంది. ఇదంతా చెప్పుకోవడానికి బాగానే ఉంది కానీ ప్రయాణికులు, రైళ్ల భద్రతను మాత్రం ఇటీవలి కాలంలో గాలికి వదిలేసినట్లు కనిపిస్తోంది. గతంలో రైల్వేకు ప్రత్యేకంగా ఒక బడ్జెట్, పూర్థిస్థాయి కేబినెట్ మంత్రి ఉండేవారు. హోం, ఆర్థిక మంత్రిత్వ శాఖల తర్వాత రైల్వే శాఖకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. అయితే మోడీ హయాంలో అంతా మారిపోయింది. రైల్వే బడ్జెట్‌ను కేంద్ర సాధారణ బడ్జెట్‌లో భాగం చేసేశారు. అలాగే పూర్తిస్థాయి మంత్రి కూడా లేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం రైల్వే శాఖ వ్యవహారాలు చూస్తున్న అశ్వినీ వైష్ణవ్‌కు ఆ శాఖతోపాటు ఐటి వ్యవహారాలు కూడా అప్పగించారు. ఫలితంగా ఆయన రైల్వే వ్యవహారాలపైన పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారు. ఫలితంగా లక్షలాది మంది ఉద్యోగులుండే రైల్వే శాఖలో ఒక విధమైన నిర్లక్ష ధోరణి క్రమంగా వ్యాపిస్తోంది. నిత్యం ఎక్కడో ఒక చోట రైలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అనేక సందర్భాల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం భారీగానే ఉంటోంది. ఇందుకు తాజాగా జరిగిన రెండు ప్రమాదాలే నిదర్శనం. ఆదివారం నాడు తమిళనాడులోని తిరువళ్లూర్ రైల్వే స్టేషన్ వద్ద డీజిల్ లోడుతో వెళుతున్న గూడ్సు రైలు పట్టాలు తప్పడంతో వ్యాగన్లలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి భారీగా ఆస్తి నష్ట సంభవించింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు కానీ కోట్లాది రూపాయల డీజిల్ అగ్నికి ఆహుతి అయింది. సోమవారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో జరిగిన ప్రమాదం అందర్నీ విస్తుపోయేలా చేసింది. లూప్‌లైన్‌లో ఆగి ఉన్న రాయలసీమ, షిర్డీ రైళ్ల బోగీల్లో ఒక్కసారి ఉవ్వెత్తున మంటలు ఎగసిపడి బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు కానీ ఈ ఘటన జనాన్ని భయభ్రాంతులకు గురిచేసింది. ఖాళీగా ఉన్న రైలు బోగీల్లో మంటలు ఎలా చెలరేగాయి? ఇది సాంకేతిక లోపమా లేక ఆకతాయిలు ఎవరైనా చేసిన పనా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ముంబైలో లోకల్ రైళ్లనుంచి జారిపడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రద్దీ సమయంలో వేలాడుతూ ప్రయాణిస్తున్న వారిని ఎదురుగా వస్తున్న మరో లోకల్ రైలు ప్రయాణికులు తగలడంతో ఎనిమిది మంది జారిపడగా నలుగురు విగత జీవులుగా మిగిలారు. ఈ ఘటన తర్వాత ముంబైలో అన్ని లోకల్ రైళ్లకు తలుపులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఏదిఏమయినా ఈ ప్రమాదాలు అన్నీ రైల్వేలో భద్రతా వైఫల్యానికి అద్దం పడుతున్నాయి. మరోవైపు ఇటీవలి కాలంలో రైళ్లలో దోపిడీలతోపాటుగా అత్యాచారాలు కూడా జరిగిపోతున్నాయి.

# పంచాయితీ ఎన్నికలపై బిఆర్ఎస్ నజర్

- మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ సమాలోచనలు

**మహబూబ్‌నగర్,జూలై15:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీ-సీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని సాగనున్నారు.



ఇప్టపికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్



**పత్తికొండ :** కృష్ణగిరి మండలం లో పోతు గల్లు గ్రామ పంచాయితిలో గుండ్ల మల్లాపురం గ్రామానికి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ సంవత్సరం పరిపాలన లో చేసిన మంచి పనుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో... పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబి సాహెబ్,రఫీ , గురుస్వామి ప్రసాద్ సోమలింగన్న గౌడ్ సత్యం, బ్రహ్మయ్య, శ్రీరాములు, మల్లేష్, బాలకృష్ణ. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు

## అల్లూరి: ఎల్లవరం గవర్నమెంట్ హాస్పటల్లో వైద్యం కోసం బారులు తీరిన పేషెంట్లు




**అడ్డతీగల :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామపంచాయతీలో గల గవర్నమెంట్ పీహెచ్ హాస్పిటల్ నందు ఈరోజు అనగా మంగళవారం వైద్యం కోసం బార్లు తీరారు. ఏజెన్సీలో ఎక్కువ శాతం.మలేరియా.టైఫాయిడ్ బ్లడ్ ఇన్ఫెక్షన్ అవడంతో. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుంచి ఎల్లవరం గవర్నమెంట్ పీహెచ్ హాస్పిటల్ కి రావడం జరుగుతుంది. హాస్పటల్ సిబ్బంది మెడిసిన్స్ ఉన్నంతవరకు పేషెంట్లకు రికవరీ చేసి పంపించడం జరుగుతుంది అలాగే ఇంకా ఏజెన్సీలో మెరుగైన వైద్యం కోసం ఆశిస్తూ వైద్యులు కోరడమైనది.

## ఏలూరు కలెక్టర్ కార్యాలయంలోఏలూరు జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం పాల్గొన్న ఇంచార్జ్ మంత్రివర్యులు మనోహర్



**ఏలూరు జిల్లా :** ఏలూరు కలెక్టర్ వారి కార్యాలయం, గోదావరి సమావేశమందిరం లో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం నకు ముఖ్య అతిథిగా హాజరై న పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ హాజరైనారు. ఆయనతో పాటు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్టా. మహేష్ కుమార్ యాదవ్ చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్, గోపాలపురం శాసన సభ్యులు శ్రీ మద్దిపాటి వేంకటరాజు చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ దెందులూరు శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఏలూరు శాసన సభ్యులు శ్రీ బడేటి చంటి జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి ,డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి జిల్లా SP కె. ప్రతాప్ శివ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.సుపరిపాలన తొలిడుగు - ఆకాంక్ష ల నుంచి y అభివృద్ధి వైపు అనే కార్య క్రమం లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో అధికారులలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ముస్లిం పిల్లలు కనీసం డిగ్రీ వరకు అయినా చదివించాలి.. జంగారెడ్డిగూడెం జేఏసీ పిలుపు



**ఏలూరు జిల్లా** : ఉండాలి ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం గ్రామం మస్జిద్ లో మసీదు పెద్దలతో జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు సమావేశం అవటం జరిగింది. ముస్లిం సమాజంలో చదువుకున్న వారు తక్కువగా ఉండటం వలన విద్య లేకపోవడం వలన అన్ని రంగాల్లో వెనకపాటు తనానికి గురి అవుతున్నారని అందువలన ప్రతి ఒక్కరూ వారి పిల్లలని కనీసం డిగ్రీ వరకు అయిన చదివించాలని జంగారెడ్డిగూడెం జేఏసీ నాయకులు షేక్ ముస్తఫా కోరారు. రాజకీయాల్లో కూడా ముస్లింలు వెనకబడి ఉన్నారని రాజకీయ ప్రాధాన్యత తక్కువగా ఉందని తెలిపారు.చాలా గ్రామాల్లో ముస్లింలు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ కనీసం రాజకీయంగా వార్డు మెంబర్లుగా కూడా గెలవలేని పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. కనుక ముస్లిం సోదరులు వారి గ్రామాల్లో ముస్లింల పిల్లలను డిగ్రీ వరకు చదివించే ప్రయత్నం చేయాలని, ఇంటింటికి తిరిగి సర్వే చేసి డేటా సేకరించాలని డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ లేకుండా చూసుకోవాలని తద్వారా ముస్లిం సమాజం అభివృద్ధి చెందే అవకాశం ఉందని నాయకులకు తెలిపారు. పిల్లలను చదివించే విషయంలో జంగారెడ్డిగూడెం ముస్లిం జేఏసీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ముస్తఫా, షేక్ బాజీ (టిప్ టాప్) షేక్ యాకూబ్ షేక్ నజీర్ భాష షేక్ ఆదిల్, షేక్ సాజిద్, మహమ్మద్ నబీ (టీచర్) అబ్దుల్ షాహిన్, సయ్యద్ అన్వర్, షేక్ జహంగీర్, సయ్యద్ రంజాన్, షేక్ ఫరీద్, షేక్ షరీఫ్, షేక్ జిలాని, షఫీ, సయ్యద్ సమ్మీ, సయ్యద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.ం

## నూకన్న చెరువు పనిని చేపట్టిన ఉపాధి శ్రామికులు



**అల్లూరి జిల్లా** అడ్డతీగల: ఎల్లవరం పంచాయతీ నాయుడు పాకల గ్రామంలో పూర్వం నుండి ఉన్న నూకన్న చెరువు పని కోసం గతంలో ఉపాధిహామీ లో పనులు కోసం తీర్మానం పెట్టడం జరిగినది. కొత్తగా చెరువు పనిని మంగళవారం ఉపాధి శ్రామికులు చేపట్టడం జరిగినది. ఈ చెరువు ప్రారంభోత్సవానికి, పంచాయతీ సర్పంచ్, ఎంపీ టి సి, వార్డ్ మెంబర్స్, కూటమి నాయకులు, గ్రామస్తులు, ఉపాధి శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్, మొదలగువారు హాజరైనారు

# దివికేగిన నటనలో మేటి సుందరి సరోజా దేవి

### (14 జూలై 2025 రోజున తుది శ్వాస విడిచిన నాటి ప్రముఖ బహుభాషా నటి "బి. సరోజా దేవి"కి అక్షర నివాళిగా)

07 జనవరి 1938న శుభ గడియల్లో రుద్రమ్మ - బైరప్ప పుణ్య దంపతులకు బెంగుళూరులో చిన్నారి సరోజా దేవి జన్మించింది. పోలీసు అధికారి అయిన తండ్రి బైరప్పకు నాటకాలంటే మక్కువ ఉండేది. ఆయన నాటకాల్లో కూడా వివిధ పాత్రలు వేసే వారు. చిన్నతనంలోనే సరోజా దేవితో నటింపజేసి మురిసి పోయేవారు. దక్షిణ భారత చలన చిత్ర తెరపై నటిగా మెరిసిన "అభినవ సరస్వతి" సరోజా దేవి నటనను చూసి ప్రేక్షకులు మురిసిపోయే వారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. సరోజా దేవి అందాల రాసిగా, నటనలో మేటిగా, పలు భాషలో స్పష్టంగా మాట్లాడే నటిగా, అత్యుత్తమ చారిత్రాత్మక సినిమాల్లో గంభీర మనోహర నటిగా, ముఖకవళికలు - హావభావాలతో, అందాన్ని అభినయంతో మేళవించి వెండి తెరపై తనదైన చెరగని ముద్రను వేశారు.

**బహుభాషా నటీమణి:**

పాఠశాల విద్యను పూర్తి చేసిన సరోజా దేవి ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడినప్పటికీ, తన 13వ ఏట ఆమె నటించిన నాటకాన్ని చూసిన నిర్మాత 'కన్నప్ప భాగవతార్' చొరవతో 1955లో 'మహాకవి కాళిదాస' కన్నడ చిత్రంతో సినిమాలో తెరంగేట్రం చేసింది. సినీ అవకాశాలు పెరగడంతో మద్రాసుకు మకాం మార్చి తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో సహితం నటించింది. సరోజా దేవి నటించిన హిందీ సినిమా 'ససురాల్'ను చూసిన ఉత్తరాది ప్రేక్షకులు ఆమెను "మద్రాస్ కా సుందరి" అని అభివర్ణించారు. తన జీవిత కాలంలో దాదాపు 200లకు పైగా సినిమాల్లో నటించి తన నట ప్రతిభను ప్రదర్శించి విమర్శకులను సహితం మెప్పించారు. తొలి తెలుగు సినిమా 'పెళ్లి సందడి' అయినప్పటికీ విడుదలైన తొలి తెలుగు సినిమాగా 'పాండురంగ మహత్మ్యం' నిలిచింది. హిందీలో దిలీప్ కుమార్, సునీల్ దత్, రాజేంద్ర కుమార్, తమిళంలో ఎం జీ ఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్, తెలుగులో ఎన్ టి ఆర్ లాంటి నాటి అగ్ర నటుల సరసన నటించి మెప్పించారు. ఒక్క ఎం జీ ఆర్‌తో కలిసి 30, శివాజీ గణేషన్‌తో 25 విజయవంతమైన సినిమాల్లో నటించింది మన సరోజా దేవి.

**సరోజా దేవి కుటుంబ, సినీ జీవితం:**

ప్రముఖ బహుభాషా నటుడు కోట శ్రీనివాసరావు మృతి నుంచి తెలుగు ప్రేక్షకులు తేరుకోక ముందే మరో బహుభాషా నటి కూడా తన 87వ ఏట తుది శ్వాస విడవడం సినీ అభిమానుల మనసును కలిచి వేస్తున్నది. అలనాటి విశ్వ సుందరి తన నటన, అభినయాలతో ప్రేక్షకులను కట్టి పడేసి మంత్ర ముగ్ధలను చేసిన బి సరోజా దేవి వయసు రీత్యా వచ్చిన అనారోగ్యాల కారణంగా బెంగుళూరులోకి తన నివాసంలో కన్ను మూసింది. సరోజా దేవి 19వ ఏటనే వంద సినిమాల్లో, 23వ ఏటనే 161 సినిమాల్లో నటించి ఏడు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో తన అసమాన ప్రతిభను రుజువు చేసుకుంది. శ్రీహర్షను వివాహమాడిన సరోజా దేవికి భువనేశ్వరి, ఇందిరా పరమేశ్వరి అనే ఇద్దరు కూతుర్లు, గౌతం రామచంద్ర అను కుమారుడు ఉన్నారు.

**పద్మ భూషణ్ పురస్కార గ్రహీత:**

బి సరోజా దేవి నటించిన అనేక సాంఘిక, చారిత్రాత్మక, పౌరాణిక తెలుగు సినిమాల్లో భూకైలాస్, జగదేక వీరుని కథ, శ్రీ కృష్ణార్జున యుద్ధం, శ్రీ సీతారామకల్యాణం, దారుడు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, పండంటి కాపురం, విజయం మనదే, శకుంతల,దాన వీర శూర కర్ణ, నిరీక్షణ, యమధర్మ రాజు, అల్లుడు దిద్దిన కాపురం, సామ్రాట్ అశోక లాంటి అనేక ప్రేక్షక ఆదరణ పొందిన సినిమాలు ఉన్నాయి. సరోజా దేవి నటనకు సమస్త భారతం అబ్బురపడింది. ఆమె నటనకు నిదర్శనంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ(1967)', 'పద్మభూషన్(1992)', డా: రాజ్ కుమార్ జీవన సాఫల్య పురస్కారాల(2001)తో పాటు ఎన్ టి ఆర్ పురస్కారం(2009) కూడా పొందారు. సినీ సంఘాల్లో ప్రధాన భూమిక నిర్వహించిన సరోజా దేవి పలు దాతృత్వ కార్యక్రమాలను కూడా చేపట్టడం విశేషం.తన ఏడు దశాబ్దాల సినీ జీవితంలో గాసిప్‌లు లేని, మచ్చలేని ధైర్యమైన మాహా నట రాణిగా ప్రత్యేకతను చాటుకున్నారు. వంటలు చేయడం, సరదాగా మాట్లాడడం, కాలానికి తగ్గట్లుగా తన నటనను మలుచుకోవడం, టివీ షోల్లో పాల్గొనడం లాంటి ప్రత్యేకతలను సొంతం చేసుకున్న సరోజా దేవి తెలుగు సినీ తెరపై చిరస్మరణీయ ముద్రను వేశారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# భవిష్యత్తు తరాలను శాసించనున్న కృత్రిమ మేధ

### (16 జూలై "కృత్రిమ మేధ ప్రశంస దినోత్సవం" సందర్భంగా)

ఒక ఎలక్ట్రానిక్ ఉపకరణం మానవున్ని అనుకరించడం, నేర్చుకోవడం, నిర్ణయాలను తీసుకోవడం లాంటి విధులను నిర్వహించడాన్ని "కృత్రిమ మేధ (ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)" చెప్పవచ్చు. నేడు ఏఐ రంగం ఒక టెక్నాలజీ అభివృద్ధే కాదని, రానున్న తరాలకు అది ఓ విప్లవంగా మానవ జీవితాలను ప్రభావితం చేయనుందని తెలుసుకోవాలి. గత కొన్ని దశాబ్దాలు గా ఏఐ ప్రారంభ స్థాయి నుంచి నేడు భాషలను తర్జుమా చేయడం, ముఖాలను గుర్తించడం, వేసి ముద్రలకు పసిగట్టడం, వాహనాలను ఆటోమెటిక్‌గా నడపడం, రోగాలను నిర్ధారణ చేయడం, చికిత్సతో పాటు రోబోటిక్ సర్జరీలు చేయడం లాంటి పనులను చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. 2021లో ఏఐ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఏ. ఐ. హార్ట్ అను శాస్త్రజ్ఞుడు ప్రతి ఏట 16 జూలై రోజున "ఏఐ ప్రశంస దినోత్సవం" నిర్వహించి కోవాలని ప్రపంచ మానవాళికా సందేశం ఇవ్వడంతో అది ఒక సాంప్రదాయంగా ప్రపంచ దేశాలు జరుపుకోవడం కొనసాగుతున్నది.

**నిత్య జీవితంలో ఏఐ ప్రయోజనాలు:**

మానవాళి జీవనశైలిలా ఏఐ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరుచుకున్నది. నేడు వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణ, చికిత్స, సర్జరీ లాంటి ప్రయోజనాలను కలిగి ఉన్నది. రవాణా రంగంలో ట్రాఫిక్ నియంత్రణ, ఆటోమెటిక్ వాహనాల రూపకల్పన లాంటివని జరుగుతున్నాయి. విద్యారంగంలో నూతన ఆకర్షణీయ బోధనా పద్ధతులు, ట్యూటర్ విధులను ఏఐ సుసాధ్యం చేస్తున్నది. వినియోగదారుల సేవల్లో చాట్‌బూట్, వర్చువల్ ఏజెంట్స్ లాంటి విధులు నిర్వహించడంలో ఏఐ సఫలం అవుతున్నది. పర్యావరణ పరిరక్షణలో వాతావరణ నమూనాలు, శక్తి నియంత్రణ లాంటి పలు విధులను ఏఐ నిర్వహిస్తున్నది. వీటితో పాటు వినోదం, బ్యాంకింగ్, టెలీకమ్యూనికేషన్స్, ఏటి, ఆటోమొబైల్స్, గృహ విధులు లాంటి అనేక ప్రయోజనాలను ఏఐ కలిగి ఉన్నదని మన అనుభవం చెబుతున్నది. ఏఐ రంగం వరంగానే కాకుండా శాపంగా పలు నష్టాలను కూడా చూపుతోంది. పలు అనైతిక సమస్యలు, వ్యక్తిగత డాటా దుర్వినియోగాలు, ఉద్యోగాల్లో కోతలు, ఇతర పలు లోపాలను కలిగి ఉండడంతో కొంత జాగ్రత్త వహించాల్సి వస్తున్నది. భారత్‌లో ఏఐ రంగం వేగంగా వినియోగపడుతూ, పలు విజయాలను నమోదు చేసుకున్నప్పటికీ ఇతర అభివృద్ధి చెందిన దేశాల టెక్నాలజీలతో పోల్చితే కొంత మందగమనం జరుగుతున్నట్లు అర్థం అవుతున్నది. ఏఐ విసురుతున్న పలు సవాళ్లను అధిగమిస్తూ రానున్న రోజుల్లో ఈ రంగంలో భారత్ పటిష్టమైన అడుగులు వేయాలని కోరుకుందాం. ఏఐ ప్రశంస దినం వేదికగా ఏఐ అనువర్తనాలను వివరించడం, చర్చలు నిర్వహించడం, ఏఐ ప్రాజెక్టులను ప్రదర్శించడం, ఏఐ పరిశోధకులను గుర్తించి ప్రశంసించడం, నైతికతను కాపాడడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఏఐ విప్లవం చూపిన బాటలో నడుస్తూ, ఏఐ టూల్స్‌ను మానవాళి శ్రేయస్సుకు వాడుకోవడం, భారతంలో మరో తరం ఏఐ విప్లవానికి నాంది పలకడం లాంటివి జరగాలని కోరుకుందాం, మానవుడి మేధస్సుకా ఏఐ సరి సమానం కాదని కూడా నమ్ముదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# నైపుణ్యాలతో కూడిన విద్యతో మాత్రమే యువతకు బహు ప్రయోజనం

### - లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు




**కరీంనగర్, జూలై 15:**నేటి డిజిటల్-ఏఐ యుగంలో విద్యతో పాటు నైపుణ్యాలు జతగూడితేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటున్నదని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈరోజు PMSHRI జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హన్మజీపేటలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి గారు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్ఆర్ఆర్ కాలేజ్ కరీంనగర్ అన్నారు. పాఠశాల సమావేశ మందిరంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వ్యక్తిత్వ నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలి జీవితంలో వ్యక్తిత్వం నైపుణ్యాలు యొక్క ప్రాముఖ్యతను వాటిని సాధించడానికి ఉన్నటువంటి మార్గాలను వాటిని అధిరోహించడానికి కావలసినటువంటి నైపుణ్యాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగినది. సదాలోచనలు, మంచి అలవాట్లు, ప్రణాళికాబద్ధమైన దినచర్ లాంటివి మన ఉన్నతికి దోహదపడతాయని అన్నారు. అధిక స్వ జనాభా కలిగిన భారతదేశంలోని యువత ఉన్నత లక్ష్యాలను సాధించడానికి నైపుణ్య విద్యలో రాణించాలని కోరారు.చదువుకో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం తోడవ్వాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావుతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీవుగ్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సత్తా చాటాలి

### ఎన్నికల సన్నాహక సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



**కరీంనగర్, జూలై 15:**రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంఐఎం పార్టీ అత్యధిక స్థానాలను గెలిచి సత్తా చాటాలని, ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ వెళ్లి ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాంలో ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ఎంఐఎం అధ్యక్షుడు యూనుస్ నదీమ్, అధినేత అసదుద్దీన్ ఓవైసీని మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల పట్టణంలో ఆదివారం ఈనెల 20న ఓఫంక్షన్ హాల్ లో నిర్వహించ తలపెట్టిన జిల్లాస్థాయి ఎంఐఎం పార్టీ ఎన్నికల సన్నాహక సభ గోడ పత్రిక (వాల్ పోస్టర్) ను, అసదుద్దీన్ ఒవైసీ ఆవిష్కరించారు. రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అత్యధిక స్థానాలు గెలిచేట్లు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా శ్రమించాలని, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలని తమ అధినేత ఓవైసీ తమకు దిశా నిర్దేశం చేసినట్లు, గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో జిల్లాస్థాయి ఎన్నికల సన్నాహక సభ నిర్వహించడంతోపాటు, పెద్ద ఎత్తున ఎంఐఎం పార్టీలో యువకులు పెద్దలు చేరబోతున్నట్లు చెప్పారు. ఎంఐఎం పార్టీని ఉమ్మడి జిల్లాలో బలోపేతం చేసే దిశగా వివిధ పార్టీల నుండి వచ్చే నాయకులను ఎంఐఎం పార్టీలో తమ అధినేత ఆదేశాల మేరకు చేర్చుకుంటామన్నారు. ఎంఐఎం పార్టీలో చేరే వారికి ఎప్పటికీ తలుపులు తెరిచే ఉన్నాయని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ఎన్నికల సన్నాహక సభను ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. త్వరలో కరీంనగర్ పట్టణంతో పాటు, పెద్దపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని చెప్పారు.

# 40 ఏళ్ల తర్వాత కోమలి గ్రామంలో పీర్ల పండుగ



**తాడిపత్రి :**తాడిపత్రి మండలంలోని కోమలి గ్రామంలో సుమారు 40 సంవత్సరాల తర్వాత కోమలి గ్రామం లో పీర్ల పండగ మొదలుపెట్టారు మామూలుగా మొహరం నెలలో దేశవ్యాప్తంగా పీర్ల పండగ ఘనంగా చేస్తారు కానీ తాడ పత్రి మండలంలోని కోమలి గ్రామంలో దాదాపు 40 సంవత్స రాల తర్వాత పీర్ల పండగ చేయాలనే దృడం సంకల్పం తో సుంకర నాగ ముణి సుంకర పెద్దరామక్క కుమారుడు సుంకర నాగేంద్ర వీరు పీర్ల పండగ బాధ్యతలు అన్ని పూర్తి బాధ్యత వహించి నూతనం గా పీర్ల సావిడి కట్టించి స్థానిక తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి తో 14వ తేదీన ప్రారంభించి అదే రాజు పీర్ల పండగ మొదలుపెట్టి పీర్ల పెట్టెను గ్రామంలో ఊరేగింపు చేయించారు గురువారం చిన్న సరిగెత్తి ఉంటుందని శనివారం రాత్రికి పెద్ద సరిగెత్త ఉంటుందని పీర్లు ఆదివారంసాయంత్రం గ్రామోత్సవం జరిపి జల్దికి పోతా యని




ఈ సందర్భంగా తెలియజేశారు ఈ దే సందర్భంలో శని వారం రాత్రి కి సాంస్కృతి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తామ ని సుంకర నాగేంద్ర కుమ్మర కుళ్లాయప్ప సుంకర పేద్ది రాజుమరియు గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఏ అటంకం జరగ కుండా చూడాలని సుంకర నాగేంద్ర ఈ సందర్భంగా తెలిపారు

## రహదారుల పరిస్థితి పై కలెక్టర్ తో చింతలపూడి శాసన సభ్యులు సమీక్ష



**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా.చింతలపూడి రహదారుల దుస్థితి ని మెరుగు పరచల సిందిగా చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి గారిని కోరారు, ఈ మేరకు కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు ,చింతలపూడి - గురుబట్లగూడెం రోడ్ల నిర్మాణ పనులు,ఆగష్టు రెండవవారంలో రు. 4 కోట్ల వ్యయం తో, లింగపాలెం - పుప్పాలవారిగూడెం రహదారి ని కూడా రు. 1.50 లక్షల వ్యయం తో ,ఏలూరు -జంగారెడ్డిగూడెం రహదారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, చింతలపూడి -ఏలూరు, మరియు ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్లు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టాలని,చింతలపూడి మేడిశెట్టివారిపాలెం రోడ్ల నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ వారు R&B అధికారులను ఆదేశించారు. ఆడమిల్లి లో రు. 20 లక్షల వ్యయం తో వంతెన కూలిపోయిన కారణం గా డైవర్షన్ పనులను మరో రెండు రోజుల్లో చేపట్టానున్నట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల పరిస్థితులను జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్కి తెలియజేసి నిధుల మంజూరు కు కృషి చేస్తానని కలెక్టర్ వివరించారు.

## అడ్డతీగల: భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్



**అడ్డతీగల మండలం :** వంగలమడుగులో భార్యను హత్య చేసిన కేసులు ముద్దాయి మడకం జోగు దొర ను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ నరసింహమూర్తి తెలిపారు. ఈనెల 9వ తేదీన అతని భార్య విజయ కుమారిని కత్తితో నరికి పరారయ్యాడన్నారు.ఈ ఘటనపై దుచ్చర్థి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.వేట మామిడి సెంటర్లో ముద్దాయిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించామన్నారు.

## రాజోమంగిలో బగ్గు మన్న ఉపాధి శ్రామికులు



**అల్లూరు జిల్లా :** రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాల యాన్ని ఉపాధి శ్రామికులు మంగళవారం ముట్టడించారు. ఉపాధి ఇంజనీరింగ్ కన్సల్టెంట్ గా పనిచేస్తున్న రాజబాబు శ్రామికుల శ్రమకు తగిన వేతనం లభిం చకుండా అడ్డుకున్నాడని ఆరోపించారు. ఎండలో పనిచేస్తున్న తమకు సరైన వేతనం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో యాదగిరికి వినతి పత్రం అందజేశారు.

## నంది రెడ్డి గారి పల్లి పంచాయతీ ఆఫీస్కు వచ్చిన జనసేన పార్టీ లీడర్స్





**మదనపల్లి :** నంది రెడ్డి గారిపల్లి పంచాయతీ ఆఫీస్ కు కురబలకోట మండల జనసేన టీం గల్లా అంజి, కాకర్ల సుధీర్, పూల రామచంద్ర, రెడ్డి శేఖర్, బాలాజీ, శెట్టి రంగనాథ బండి వినోద్,మంచూరి వంశీ, నానీ వెళ్ళి సెక్రెటరీ మేడం తో జనసేన పల్లెబాట ప్రోగ్రాం గురించి మాట్లాడడం జరిగింది ఇంతకముందు జనసేన టీం చేసిన మారుతీ నగర్, తట్టివారిపల్లి, తుంగవారిపల్లి. పల్లెబాట ప్రోగ్రాం లో ప్రజల సమస్యలు గురించి మాట్లాడి క్లియర్ చేయాలని అని హామీ తీసుకోవడం జరిగింది.మేడం కూడా కొత్తగా ట్రాన్స్ఫర్ ఇయ్యి వచ్చారు చాలా బాగా రిసీవ్ చేసుకున్నారని.ప్రజల సమస్సయలు కచ్చితం గా క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారని ధన్యవాదములుతెలిపారు నందిరెడ్డి గారి పల్లి సెక్రెటరీ శెట్టి రాజేష్.కురబలకోట మండల జనసేన లీడర్.జై జనసేన జై పవన్ కళ్యాణ్.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన నూతన గురుద్వారా కమిటీ మెంబర్స్...



**మదనపల్లి :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మంగళవారం రోజున కరీంనగర్ గురుద్వారా నూతన కమిటీ మెంబర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురుద్వార నూతన అధ్యక్షులుగా నియమితులైన సర్దార్ హర్మిందర్ సింగ్ , జనరల్ సెక్రెటరీ సర్దార్ యస్పాల్ సింగ్ లకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. గురుద్వారా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సిక్కు కమ్యూనిటీ , గురుద్వారా సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు . సాధ్యమైనంతవరకు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బల్బీర్ సింగ్, నాయకులు సర్దార్ రవీందర్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ తలకోన
### అన్నదాన సరుకులు పంపిణీ చేసిన వెంకట సిద్ధులు

**తలకోన:** శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానము తలకోన నందు నిత్య అన్నదానము కొరకు పులిబోను పల్లి కి చెందిన కుంభ వెంకట సిద్దులు గారు సాయిబాబా గుడి తరపున అన్నదానము కొరకు 13000 విలువ గల ప్రొవిజన్స్ ఇచ్చి వున్నారు అని కార్యనిర్వహణా ధికారి .రవీంద్ర రాజు ఒక ప్రకటనలో తెలిపారు




# జేసీ నివాసంలో మహిళలు సమావేశం

**తాడిపత్రి :** పెద్దారెడ్డి వస్తాడన్నా సమాచారంతో ఏకమైన మహిళ సంఘాలు,మహిళలు జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు.కొంతమంది మహిళలు ప్రసంగిస్తూ పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వం అతడు వస్తే మళ్లీ ఫ్యాక్షన్ చేస్తాడు మా ఇళ్లను కొల్లగొడతాడు.అందుకే మేము పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనివ్వమనీ మహిళలు కదం తొక్కరూ.కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవి మాట్లాడుతూ పెద్దారెడ్డి గత ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండడం వల్ల అభివృద్ధి అడుగంటింది. ఎప్పుడైతే కూటమి ప్రభుత్వం తాడిపత్రిలో ఏర్పడిందో అభివృద్ధి పరిగెడుతుంది.మహిళలని కూడా చూడకుండా నా పైన మూడు ఎస్సీ ఎస్టీ కేసులు 14 పైగా కేసులను పెద్దారెడ్డి తొత్తైన డీఎస్పీ చైతన్యతో పెట్టించారనీ చెబుతూ భావోద్వేగానికి లోనైనా కౌన్సిలర్ జింక లక్ష్మీదేవి ఐదేళ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అధి కారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరి పై అనేకఅక్రమకేసులు బనయించావు.అందిన కాటికి సొమ్మును దోచుకొని దాచుకు న్నావ్.వైస్ చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ మా తాడిపత్రిలోకి వైసిపి నాయకులు ఎవరైనా రావచ్చు కేతిరెడ్డి పెద్దారెడ్డి కుటుంబాన్ని మాత్రం రానివ్వమన్నారు.మాల



కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ మాట్లాడుతూ నేను ఈరోజు అధికారులతో సహా కూర్చోవడం సెక్రటేరియట్ కు వెళ్లడంలాంటివి చేస్తున్నను అంటే అది కేవలం జెసి కుటుంబం నాకు పెట్టిన బిక్ష అన్నారు.ఏ పార్టీ వచ్చిన ఫ్యాక్షన్ చేస్తా అని పలికిన పెద్దారెడ్డి గాడిద తాడిపత్రికి వస్తే ఇంకెంతమంది జీవితాలను నాశనం చేస్తాడో ఊహించు కొంటేనే భయం వేస్తుందన్నారు కొంకరి కమలమ్మజేసీ ప్రభాకర్ రెడ్డి మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈరోజు మేమంతా ఇక్కడ ఉన్నామంటే అది కేవలం తాడిపత్రి ప్రజలు మాకు మరో జీవితాన్ని



ఇచ్చామన్నారు.ఈరోజు పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తారని తెలుసుకుని మీరంతా అతని తరిమికొడతామని మా ఇంటి వద్దకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.18వ తేదీ పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తాడని సోషియల్ మీడియాలో వస్తున్నాయని.ఆరోజు కూడా నీచుడు పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అడుగు పెట్ట నివ్వమని మహిళలు శబదం చేశారు.జెసి కుటుంబం ఎప్పటికీ తాడిపత్రి ప్రజలకు మహిళా మణులకు రుణపడి ఉంటుందని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

## ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలి జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి రవిచంద్ర

**ఏలూరు జిల్లా :** ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తప్పవని జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి రవిచంద్ర సీఐ సుభాష్ ఎస్సై జబీర్ ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు హెచ్చరించారు జంగారెడ్డిగూడెం (టౌన్) (రూరల్)జంగారెడ్డిగూడెం పట్టణంతోపాటు మండలాల్లో ఉన్న ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రవిచంద్ర సీఐ సుభాష్ ఎస్ఐ జబీర్ ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు హెచ్చరించారు.మంగళవారం జంగారెడ్డిగూడెం సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్కి పిలిచి ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు పర్యవేక్షణ లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిచంద్ర సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్ ఎస్ఐ జబీర్



మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించ వద్దాన్నారు. ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలన్నారు. డిజె సౌండ్లతో



వెనక వచ్చే వారికి ఇబ్బంది కలిగిస్తే అటువంటి వారిపై యాక్షన్ ఉంటుందని అన్నారు.పరిమితికి మించి ప్రయాణికులను ఆటో లో ఎక్కించవద్దాన్నారు.ఆటోలో ప్రయాణించే వారితో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో 20 ఆటో యూనియన్లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడి మున్సిపల్ కార్మికుల వేతన వ్యత్యాసాలు అమలు చేయాలి

**ఏలూరు జిల్లా :** చింతలపూడి నగర పంచాయతీ కార్మికుల సమావేశం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద జరిగింది. కార్మికులకు చెల్లించవలసిన ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు చింతలపూడి నగర పంచాయతీ చెల్లించడం లేదని, నగర పంచాయతీ అయిన దగ్గర నుండి పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు ప్రభుత్వ జీవోల ప్రకారం అమలు చేయకుండా అరకొర జీతాలు ఇస్తున్నారని, ప్రభుత్వ వ్యవస్థలోనే కార్మికులకు ప్రభుత్వ జీవోల ప్రకారం జీతాలు అమలు చేయకపోవడం పారిశుధ్య కార్మికుల శ్రమను దోచుకోవడమేనని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ వి ఎస్ నారాయణ చింతలపూడి మున్సిపల్ కార్మికుల సమావేశంలో అన్నారు. ప్రభుత్వ జీవోల ప్రకారం ఒక్కొక్క పారిశుధ్య కార్మికునకు రెండు లక్షల పైనే జీత వ్యత్యాసం బకాయి చింతలపూడి నగర్ పంచాయతీ ఇవ్వాలని ప్రభుత్వ సంస్థలే కార్మికులను ఈ విధంగా మోసం చేయడం సోచనీయమని అన్నారు. చింతలపూడి మేజర్



పంచాయతీ స్థాయి నుండి నగర పంచాయతీగా రూపుదిద్దుకొని నాలుగు సంవత్సరాలు దాటింది. అప్పటినుండి ప్రజల వద్ద మున్సిపల్ నిబంధనల ప్రకారం పన్నులు వసూలు చేస్తున్నప్పుడు కార్మికులకు మున్సిపల్ జీవో నిబంధనలు ఎందుకు వర్తింప చేయట్లేదని, కార్మికులకు ఇవ్వవలసిన సెలవులు గాని, జాతీయ సెలవులు గాని కార్మికులకు ఇవ్వటం లేదని, పని భారం విపరీతంగా పెంచి రోజుకు 9 గంటల పైగా పనిచేపిస్తున్నారని ఇందుకు నిరసనగా పారిశుధ్య కార్మికులకు Go ప్రకారం వేతనాలు పెంచాలని, పని భారం తగ్గించాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు ఇవ్వవలసిన ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెకు సంఘీభావంగా చింతలపూడి నగర పంచాయతీ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు అవుతారని, ఈనెల 19వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియ జేసి సమ్మె నోటీసు నగర పంచాయతీ కమిషనర్ కు, లేబర్ డిపార్మెంట్కు అందజేస్తామని సమస్యను పరిష్కరించుకుంటే సమ్మె చేయటానికి కూడా వెనకాడబోమని సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వర్రావు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కోదండ రామ చెక్కభజన కళాకారుల సంఘం 6వ ఆవిర్భావ దినోత్సవ వార్షికోత్సవాలకు కదలిరండి

**తాడపత్రి :** ఈనెల 22వ తారీకు అనంతపురం జిల్లా కేంద్రంలోని పెన్నవర్ భవనంలోజరుగు శ్రీ కోదండ రామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతపురం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అవార్డు గ్రహీత సీనియర్ చెక్కభజన కళాకారులు ఎస్ పుల్లయ్య ను కడప జిల్లా పొద్దుటూరు రూరల్ బొజ్జులవారి పల్లెలో ఉన్నటువంటి ఎస్ పుల్లయ్యను శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుళ్లాయప్ప కోమలి పెద్దిరాజు కలిసి పట్టు శాలువా పూలహారంతో ఘనంగా సన్మానించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది స్పందించిన పుల్లయ్య సంతోషం వ్యక్తం చేస్తూ చెక్కభజన కళాకారుల కోసం నిరంతరం కృషి చేస్తున్న మీకు ఖచ్చితంగా అండగా ఉంటానని మీ కార్యక్రమానికి ఖచ్చితంగా వస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా చెక్కభజన కళాకారుల సమస్యలపై ఎస్ పుల్లయ్య అమ్మలదిన్నె



కుళ్లాయప్ప చర్చించడం జరిగింది అలాగే చెక్కభజన కళాకారుల



సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోవాలని ఈ సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎం నరసింహులు జి రామసుబ్బయ్య ఎం చిన్న నరసింహులు రఘు రాముడు తదితరులు పాల్గొన్నారు

## రామస్వామి గుడి వీధి లో సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం..

**యాడికి :** యాడికి పట్టణంలో ఈరోజు "సుపరి పాలనలో తొలి అడుగు" లో భాగంగా మన ప్రియతమ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యాడికి పట్టణ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి అలాగే ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి మరియు మన గౌరవ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గారు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఆయన పడుతున్న శ్రమ గురించి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమం లో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, జేసీ



అభిమానులు విశ్వనాథ్, టీడీపీ నాయకులు రామచంద్ర,సుభహాన్, బద్దల రాముడు,గుండా నారాయణ స్వామి,కూన వెంకట స్వామి, నంద్యాల రంగ స్వామి, వంకం రాజు, ఎల్లపు రమణ పామిశెట్టి గోపి, పాల భూసి,పూలతోటరవి,అన్నం శీనా,రాజు, కరీం, సెల్ పాయింట్ చాంద్ భాషా, ఫైబర్ చందు, తిరుమలేష్, యువరాజ్, వీరేష్, నారాయణ స్వామి, కాశెట్టి శీనా అజయ్, చాంద్ భాషా పాల్గొనడం జరిగింది

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్

**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామం లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్త చెట్టు మీద నుంచి పడిపోవడం తో ఆ వ్యక్తి నీ పరామర్శించి పది వేలు ఆర్థిక సహాయం చేసిన ఏలూరు పార్లిమెంట్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఈ కార్యక్రమంలో నందిగాం సీతారాం తిలక్ బాబీ ) శాఖమూడి శ్రీనివాసరావు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గ్రామాభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం

**నారాయణపేట జిల్లా / :**గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యద ర్శుల పాత్ర కీలకమని పి. సుధాకర్ రెడ్డి ఇంచార్జి డి.పి. ఓ. పేర్కొన్నారు. మంగ ళవారం సింగారం డిఎంహెచ్వో కాన్ఫ రెన్స్ హాల్లో భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, గ్రామ సభలపై ఎంపిక చేసిన కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. తెలంగాణ పంచాయతీ రాజ్ 2018 –చట్టం ప్రకారం గ్రామస్థా యిలో జరుగు తున్న ప్రతి కార్య క్రమం,ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులపై గ్రామసభల్లో చర్చ జరిగేలా చూడాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖ లతో సమన్వయం చేసుకుని ఉత్తమ పంచాయతీలుగా కార్యదర్శులు వాటిని తీర్చిదిద్దాలని ఆకాంక్షిం చారు. ఈకార్యక్రమంలో డియల్.పిఓమాస్టర్ ట్రైనర్,పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు

# ఉట్కూర్ లోని, ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట జిల్లా:** ఊట్కూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సెక్రటరీ శ్రీనివాస్ రావు యూత్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి టౌన్ అధ్యక్షులు కొక్కు లింగం గోవిందప్ప ex mptc, దత్తు రాఘవేందర్ గౌడ్ చందు, ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది

# చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో వసతి పొందుతున్న పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్ ://** జిల్లాలోని చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ల (CCIs)లో వసతి పొందుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని 44 మంది అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. దీంతో వారు ప్రభుత్వంతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఏకంగా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అర్హత కలిగారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసిన రెండవ జిల్లా నిర్మల్ కావడం గర్వకారణమన్నారు.

# కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో భూ హద్దులను గుర్తించేందుకే రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టినట్లు ఆర్డీఓ రత్న కళ్యాణి తెలిపారు.





**నిర్మల్: జిల్లా** కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న రెవెన్యూ భూ సర్వే ప్రదేశాన్ని నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి మంగళవారం సందర్శించా రు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడు తూ, 2015 సంవత్సరంలో అటవీ శాఖ భూములను పునరావాస గ్రామాల ప్రజల ప్రయోజనాల కొరకు డీనోటిఫై చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. రాంపూర్, మైసంపేట్ పునరావాస గ్రామాల ప్రజలకు చట్ట ప్రకారం భూములు పంచేందుకు అర్హులను గుర్తించామని అన్నారు. ఈ భూముల తుది హద్దులను గుర్తించేందుకే అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. ఈ సర్వేపై ప్రజలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. భూ సర్వేకు సంబంధించి సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని తెలిపారు. భూ హద్దుల గుర్తింపు సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

# పెండింగ్ స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయండి

**ఎస్ఎఫ్ఐ మణుగూరు మండల కమిటీ డిమాండ్:**



**మణుగూరు:** మణుగూరు ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి అశ్వవర్ధన్ అధ్యక్షత వహించగా. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మదాసు అఖిల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్లు సకాలంలో రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్య ప్రదాన అంశంగా చెప్తున్న ప్రభుత్వాలు విద్యార్థి లా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని స్కాలర్షిప్ల ఫ్లీజ్ మెంబర్స్ మెంటు విడుదల కాక విద్యార్థులకు చాలా సంవత్సరాలు అవుతున్నాయని జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అనంతరం కాలేజీ ఎస్ఎఫ్ఐ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని కళాశాలఎస్ఎఫ్ఐ కమిటీ అధ్యక్షులుగా హర్షవర్ధన్. కార్యదర్శిగా మనోజ్. కమిటీ సభ్యులుగా తేజస్విని సంగీత రమ్యశ్రీ సింధూద్ నందిని సంజన పావని రంజిత్ జస్వంత్ నాగ సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కట్టేది ఎప్పుడు పాలమాకుల జంగయ్య

**షాద్ నగర్ జులై15:**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఎప్పుడు నిర్మిస్తారు సమాధానం చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల మహాసభ లాల్పహాడ్ సలీం ఫంక్షన్ హాల్ లో కామ్రేడ్ బంగారు చంద్రయ్య ప్రాంగణంలో పిట్టే మాణిక్యరావు ఎం అనిత అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జూరాల బ్యాక్ వాటర్ తీసుకొని 73 కిలోమీటర్లు 9వేల కోట్లతో నిర్మిస్తే 12 మండలాలు సాగు బాటుఐతాయి అని రిటైర్ ఇంజనీరింగ్ ఫోరం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నివేదిక నిచ్చింది కానీ దానికి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిధులు కేటాయించలేకపోయింది కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 10 కోట్ల రూపాయలను సర్వే పనుల నిమిత్తం కేటాయింపు జరిగింది అయినా సర్వే పనులు చేయించలేక ఆ డబ్బులు ఖర్చు పెట్టలేక పోయింది కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వమని ఆయన విమర్శించారు తెలంగాణ వచ్చినంక నేను నిర్మిస్తానని ఉమ్మడి కొందుర్గు మండల కేంద్రంలో హామీ ఇచ్చిన కెసిఆర్ తెలంగాణ వచ్చి పది సంవత్సరాల కాలంలో దాని డిజైన్ మార్చి శ్రీశైలం బ్యాక్ వాటర్ తోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాని నిర్మిస్తా అని ప్రగాలు పలికి కరివేనా ఉదండాపూర్ లోకిరేవు చిన్న చిన్న ప్రాజెక్టులు అంతంత మాత్రంగానిర్మిస్తూ తీర లక్ష్మీదేవి ప్రాజెక్టుకు కనీసం పునాది రాయకుండా వేలేకపోయినరని ఇది గత ప్రభుత్వ దౌర్భాగ్య పరిస్థితి అని ఆయన మండిపడ్డారు కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ పలుమార్లు లక్ష్మీదేవి పల్లి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథక స్థల పరిశీలన లాంటివి అనేకం చేశాయి కేసీఆర్ ప్రభుత్వం మీద చవాకులు ఆవాలు పేలి



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఆ పథకం ఊసే లేదని ఇదెక్కడి అన్యాయం అని ఆయన విమర్శించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టకపోతే సిపిఐ పార్టీ తరఫున పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం





జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు. వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన పేదలకు చక్కని వరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**ఎంతోమంది బాధితులకు ఆర్థిక స్థితిగతుల నుంచి ఊరట ఇస్తున్నా యి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



**రాజేంద్రనగర్, జులై 15.** అనారోగ్యానికి గురైన నిరుపేదలకు చక్కని వరంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మారాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక మండల పరిధిలో అనారోగ్యానికి గురై కోల్కొన్న బాధితులకు మంగళవారం శంషాబాద్ మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మూడు లక్షల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా కవ్వగుడ గ్రామానికి చెందిన ఆకాష్ 60 వేల చెక్కు, కుమార్ కు 14 వేల చెక్కు, సునీత కు 18 వేలు, అదే విదంగా బురుజుగడ్డ తండా కు చెందిన విస్లావత్ సవిత కు 40వేల చెక్కు, పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన నక్క చంద్రయ్య కు 60 వేల చెక్కు అదే విదంగా హామీదుల్లా నగర్ గ్రామానికి చెందిన గడ్డం మల్లమ్మ రూ 50వేల చెక్కు, పోరెడ్డి సంధ్య 54 వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక వరం లాంటిదని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్, చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, శ్రీనివాసరెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్, గ్రామాల సర్పంచులు రమేష్ యాదవ్, సత్యానందం, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, ధన్పాల్, నరేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజన ప్రజలకు ఆధార్ కార్డులివ్వండి

**గ్రామాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి సామాజిక కార్యకర్త, న్యాయవా ది కర్నె రవి**

**మణుగూరు:**మణుగూరు, : అందరికీ ఆధార్ ఓ వరమని, ఆధార్ కార్డ్ తో అన్ని ప్రభుత్వ అందుకోవచ్చని, కానీ మండలంలోని మారుమూ ల గిరిజనులకు మాత్రం అది ఇంకా ఓ శాపంగా మారిందని,సామాజిక కార్యకర్త, న్యాయ వాది కర్నె రవి అన్నారు. ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధా ర్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ మంగళవారం ఆయన తహసిల్దార్ అద్దంకి నరేష్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా రవి మాట్లాడుతూ.. మండలం లో మారుమూల ఆది వాసి గ్రా మాలైన ఖమ్మం తోగు, బుగ్గ, బు డుగుల, పెద్దిపల్లి, ఇప్ప ల గుంపు గ్రామాలకు చెందిన గుత్తి కోయ ప్రజల పిల్లలకు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు, లేకపోవడంతో చదువుకు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఇప్పటి వరకు దూరంగా ఉన్నారని తెలిపారు. ఓవైపు ఆయా గ్రామాల్లో అధికంగా నిరక్షరాస్యులు ఉన్నా రని, దీంతో వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక నేటి వరకు ఆధార్ కార్డులను ప్రజలు పొందలేదన్నారు. ప్రభుత్వ సంక్షే మపథకాలు పొందాలంటే తప్ప నిసరిగా ఆధార్ కార్డు అవసర మని, మొదటిగా జనన ధ్రువీ కరణ పత్రం



అవసరమని, ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో వారికీ ఇప్పటి వరకు ఆధార్ కా ర్డులు మంజూరు కాలేదన్నా రు. విద్యార్థులను స్కూల్లో వేయాలంటే ఆధార్ తప్పనిసరి, రేషన్ కార్డ్ కావాలంటే ఆధార్ ఉండాలి, అనుకోని ప్రమాదం జరిగితే ఆరోగ్యశ్రీ కింద చికిత్సకి కూడా ఆధారే కీలకం. కానీ ఆధా ర్ గురించి, పథకాల గురించి సరైన అవగాహన లేక గిరిజ నులు వీటన్నిటికీ దూరమై పోయారని, పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలలో బర్త్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా, కుటుంబ వివరాలను నమోదు చేసుకొని మండల స్థాయి అధికారులు సమన్వయంతో వందశాతం గిరిజనులకు ఆధార్ కార్డులను అందించేందుకు చర్యలు తీసు కోవాలని కోరారు.

# క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి. స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు



ప్రయాగ్‌రాజ్: క్రికెటర్ యశ్ దయాల్‌కు ఊరట లభించింది. అతన్ని అరెస్టు చేయవద్దు అని అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. ఓ మహిళను లైంగికంగా వేధించినట్లు ఆ ఐపీఎల్ క్రికెటర్‌పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున యశ్ దయాల్ ఆడుతున్నాడు. తదుపరి విచారణ వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ విషయాన్ని అతని తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి పేర్కొన్నారు.జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ క్రికెటర్ దయాల్ పిటీషన్ దాఖలు చేశాడు. 27 ఏళ్ల క్రికెటర్‌పై జూలై ఆరో తేదీన పిటీషన్ నమోదు అయ్యింది. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 69 (మోసపూరితంగా, లైంగికంగా వేధించడం) కింద కేసు బుక్ చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ మహిళను శృంగారపరంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఇద్దరూ అయిదేళ్ల క్రితం కలుసుకున్నారు. కానీ దయాల్ ప్రతిసారి పెళ్లిని వాయిదా వేస్తూ వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రికెటర్ మరో అమ్మాయితో తిరుగుతున్నట్లు సదరు మహిళ ఫిర్యాదులో వెల్లడించింది. ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్‌కు జూన్ 21వ తేదీన ఆమె ఫిర్యాదు అందింది.

# యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్



ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ పై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్స్ట్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకుసమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదారుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.

# నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్ 317 పాయింట్లు సెన్సెక్స్ జంప్.



దేశీయ స్టాక్ మార్కెట్‌లో నాలుగు రోజుల తర్వాత మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. జూన్ నెలలో భారత దేశ ద్రవ్యోల్బణం 77 నెలల కనిష్ట స్థాయి 2.1శాతానికి తగ్గింది. ఈ క్రమంలో మార్కెట్‌లో అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,233.16 ఫ్లాట్‌గా మొదలైంది. ఈ తర్వాత కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 82,221.74 పాయింట్ల కనిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,743.62 పాయింట్లకు చేరింది. చివరకు సెన్సెక్స్ 317.45 పాయింట్లు పెరిగి 82,570.91 వద్ద ంది. ఇక నిఫ్టీ 113.50 పాయింట్లు పెరిగి 25,195.80 వద్ద ముగిసింది. అన్ని రంగాల సూచీలు ఫార్మా, ఆటో, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ 0.5–1 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం పెరిగాయి. హీరో మోటోకార్ప్, సన్ ఫార్మా, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, శ్రీరామ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను నమోదు చేశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎటర్నల్, టాటా స్టీల్ నష్టపోయాయి. విస్తరణ ప్రణాళిక నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు 5 శాతం పెరిగాయి. ర్యాలీస్ ఇండియా షేర్లు 52 వారాల గరిష్టాన్ని తాకాయి. క్యూ 1లో లాభం దాదాపు రెట్టింపు అయిన విషయం తెలిసిందే. తేజస్ నెట్‌వర్క్స్ షేర్లు క్యూ 1లో నష్టాల నేపథ్యంలో షేర్లు 6 శాతం పడిపోయాయి. యూఎస్ పేటెంట్ సెటిల్‌మెంట్ లెక్సెల్వి ప్రారంభానికి మార్గం సుగమం కావడంతో సన్ ఫార్మా షేర్లు దాదాపు 3శాతం పెరిగాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వే నుంచి ఆర్డర్లతో రైల్‌టెల్ కార్పొరేషన్ షేర్లు 2 శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్ షేర్లుమిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు జూన్ త్రైమాసికంలో నికర లాభం 5శాతం పెరగడంతో షేర్లు 2 శాతం పెరిగాయి. బీఎస్ ఈలో 140 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి. ఇందులో ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్, నిప్పాన్ లైఫ్, హెచ్‌డీఎఫ్ ఏఎంసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, జిల్లెట్ ఇండియా, యూటీఐ ఏఎంసీ, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్, అనుపమ్ రసాయనన్, లారస్ ల్యాబ్స్, ఈఐడీ ప్యారీ, గ్లోబల్ హెల్త్, సియట్, జేఎం ఫైనాన్షియల్ ఉన్నాయి.

# 9 పరుగులిచ్చి 6 వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్



కింగ్‌స్టన్: వెస్టిండీస్‌తో జరిగిన మూడవ టెస్టులో ఆస్ట్రేలియా 176 రన్స్ తేడాతో గెలిచి సిరీస్‌ను 3–0 తేడాతో కైవసం చేసుకున్నది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ అత్యంత దారుణంగా విఫలమైంది. కేవలం 27 పరుగులకే ఆ జట్టు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ చెలరేగిపోయాడు. జమైకా పిచ్‌పై నిప్పులు చెరిగాడు. 9 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తీసుకున్నాడు. మరో ఆసీస్ పేసర్ బోలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో హ్యాట్రిక్ తీసుకున్నాడు. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలోనే వెస్టిండీస్ అత్యల్ప స్కోరుకు ఆలౌటైంది.టెస్టు క్రికెట్‌లో 1955 తర్వాత ఓ జట్టు అత్యల్ప స్కోరుకు నిష్క్రమించింది. గతంలో ఇంగ్లండ్ చేతిలో న్యూజిలాండ్ 26 పరుగులకే ఆలౌటైంది. 2004లో ఇంగ్లండ్ చేతిలో వెస్టిండీస్ 47 రన్స్‌కు ఆలౌటైంది. ఆ తర్వాత మళ్లీ సోమవారం జమైకాలో తక్కువ స్కోరుకు నిష్క్రమించింది. వందో టెస్టు ఆడుతున్న మిచెల్ స్టార్క్ తన స్పీడ్‌తో దుమ్మురేపాడు. 9 రన్స్ ఇచ్చి ఆరు వికెట్లు తీసుకున్నాడు. 15 బంతుల్లోనే అతను అయిదు వికెట్లు తీసుకున్నాడు. చాలా వేగంగా అయిదు వికెట్లను తీసేశాడు. టెస్టు క్రికెట్‌లో 400 వికెట్ల మార్క్‌ను కూడా అతను దాటేశాడు.సబినా పార్క్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కేవలం 14.3 ఓవర్లలోనే వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసింది. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. బార్బడోస్‌లో జరిగిన మ్యాచ్‌లో 159 రన్స్ తేడాతో, గ్రెనిడాలో జరిగిన మ్యాచ్‌లో 133 రన్స్ తేడాతో నెగ్గింది. దీంతో ఫ్రాంక్ వోరెల్ ట్రోఫీని స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో స్టార్క్ హ్యాట్రిక్ మిస్సైనా.. అతని స్థానంలో బోలాండ్ ఆ ఫీట్ అందుకున్నాడు. టెస్టుల్లో హ్యాట్రిక్ తీసిన పదో ఆస్ట్రేలియా బౌలర్‌గా నిలిచాడతను.

# మూడో టెస్టులో ఓటమికి కారణాలేంటో చెప్పిన శుభ్‌మన్ గిల్ పంత్ గాయం, బుమ్రాపై కీలక అప్‌డేట్ ఇచ్చిన కెప్టెన్



భారత్–ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో లార్డ్స్ టెస్టులో ఆతిథ్య జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో ఇంగ్లండ్ 1–2 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓటమికి కారణాలు తెలిపాడు. చివరి రోజు విజయంపై తనకు నమ్మకం ఉందని.. అయితే, విజయానికి పెద్ద భాగస్వామ్యం నెలకొల్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. ఈ సందర్భంగా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ గాయంపై అప్‌డేట్ ఇచ్చాడు. గిల్ జట్టు ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశాడు. ప్రదర్శన చూస్తే చాలా గర్వగా ఉందని చెప్పుకొచ్చాడు. 'మ్యాచ్‌లో విజయం సాధిస్తామని చాలా నమ్మకంగా ఉన్నాం. ఎందుకంటే కీలకమైన బ్యాట్స్‌మెన్ ఉన్నారు. టాప్ ఆర్డర్‌లో కొన్ని మంచి భాగస్వామ్యాలు అవసరం. కానీ, మేం అలా చేయలేకపోయాం. మా కంటే ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. లక్ష్యం పెద్దదేమీ కాదు. మ్యాచ్‌లో భాగస్వామ్యం కీలకం. రవీంద్ర జడేజా చాలా సీనియర్ ప్లేయర్. అతనికి ఎలాంటి సూచనలు ఇవ్వలేదు. అతను టెయిల్ ఎండ్ బ్యాట్స్‌మెన్ ఆడుతూనే ఉండాలని కోరుకున్నాడు' అంటూ చెప్పుకొచ్చాడు.రవీంద్ర జడేజా ఒంటరి పోరాటం..లార్డ్స్ టెస్టులో టీమిండియా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 82 పరుగులకు ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ, రవీంద్ర జడేజా 181 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 61 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఎనిమిదో వికెట్‌కు నితీశ్ రెడ్డి (13)తో కలిసి 91 బంతుల్లో 30 పరుగులు, జస్ప్రీత్ బుమ్రా (05)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 132 బంతుల్లో 35 పరుగులు, సిరాజ్‌తో కలిసి చివరి వికెట్‌కు 80 బంతుల్లో 23 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి టీమిండియాకు విజయంపై ఆశలు రేకెత్తించాడు. కానీ, ఓ వైపు ఒంటరి పోరాటం చేసినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు.పంత్, బుమ్రాపై కీలక అప్‌డేట్.. వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ మాంచెస్టర్ టెస్టులో ఆడుతాడని గిల్ తెలిపాడు. స్కాన్‌లో పంత్ వేలికి ఎలాంటి పెద్ద గాయం కాలేదని తేలిందని.. నాలుగో టెస్ట్ వరకు ఫిట్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మూడో టెస్ట్ తొలి రోజు రెండవ సెషన్‌లో పంత్ ఎడమ చూపుడు వేలుకు గాయం కావడంతో మైదానం విడిచి వెళ్లాల్సి వచ్చింది. గిల్ మాట్లాడుతూ పంత్ స్కానింగ్ కోసం వెళ్లాడు. అతనికి పెద్దగా గాయం కాలేదు. కాబట్టి మాంచెస్టర్ మ్యాచ్ వరకు సిద్ధమవుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగో టెస్ట్‌కు జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉంటాడాఅనిప్రశ్నించగా..సమాధానం ఇవ్వలేదు.

# ఢిల్లీలో టెస్లా రెండో షోరూం ఈ నెలాఖరులోనే ప్రారంభం



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైనట్లు తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ లో తన సెకెండ్ షోరూంను తెరవనున్నట్లు సమాచారం.పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం.. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ప్రారంభించనుంది. ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ నెలాఖరులో ఢిల్లీ షోరూం కూడా ప్రారంభం కానున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాల సమాచారం.ముంబైలో టెస్లా తొలి షోరూం ప్రారంభంటెస్లా (భారత విపణిలోకి అడుగుపెట్టింది. ఇవాళ ఉదయం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఈ ఈవెంట్‌కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. ఇక పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.మోడల్ కార్ల అమ్మకాలు.డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ జూలై 20, 29 తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు

లాస్ ఏంజిల్స్: 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ మెగా ఈవెంట్‌కు చెందిన క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించారు. లాస్ ఏంజిల్స్‌కు 50 కిలోమీటర్ల దూరంలో పొమినా సిటీలో ఉన్న ఫెయిర్‌గ్రౌండ్స్ స్టేడియంలో తొలి మ్యాచ్ ఆడనున్నారు. 2028, జూలై 12వ తేదీన క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. జూలై 20, 29వ తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు ఉంటాయని ఒలింపిక్స్ కమిటీ తెలిపింది. టీ20 ఫార్మాట్‌లో ఒలింపిక్స్ క్రికెట్ నిర్వహించనున్న విషయం తెలిసిందే.మహిళలు, పురుషుల విభాగాల్లో మొత్తం ఆరు జట్లు క్రికెట్ మెడల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 180 మంది క్రికెటర్లు గేమ్స్‌కు రానున్నారు. 1900 సంవత్సరంలో జరిగిన ఒలింపిక్స్‌లో చివరిసారి క్రికెట్‌ను నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు స్థానం కల్పించలేదు. జూలై 14, 21 తేదీల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఉండవు. 1900లో జరిగిన క్రికెట్ టోర్నీలో కేవలం రెండు జట్లు మాత్రమే పోటీపడ్డాయి. మెడల్ కోసం బ్రిటన్, ఫ్రాన్స్ పోటీపడ్డాయి. లాస్ ఏంజిల్స్‌లో పాల్గొనే 12 జట్లలో.. ఒక్కొక్క జట్టుకు 15 మంది సభ్యులను ఎంపిక చేసే అవకాశం కల్పించారు.

# చిన్న నగరాలకు ఐటీ కళ



దేశీయ ఐటీ పరిశ్రమ చూపు చిన్న నగరాలవైపు మళ్లింది. ఇన్నాళ్లు బెంగళూరు, ఢిల్లీ–ఎన్‌సీఆర్ తదితర సంప్రదాయ ఐటీ హబ్‌లలోనే స్థిరపడుతూ వచ్చిన సాఫ్ట్‌వేర్ రంగం.. రూటు మార్చింది. వరంగల్, విశాఖపట్నం, కోయంబత్తూర్, ఉదయ్‌పూర్, నాగ్‌పూర్ వంటి ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో తమ కార్యకలాపాలను ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్కడ పనిచేసేందుకు ఉద్యోగులనూ పెద్ద ఎత్తున నియమించుకుంటూపోతున్నాయని ప్రముఖ హెచ్‌ఆర్ సేవల సంస్థ టీమ్‌లీజ్ చెప్తున్నది. జెనరేటివ్ ఏఐసహా ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల్లో మైసూరు నగరం ఆకర్షణీయంగా ఉందంటున్నది. ఈ నియామకాల్లో 32 శాతం ఇక్కడే జరిగాయన్నది.జోరుగా రిక్రూట్‌మెంట్స్‌ఈ ఏడాది జనవరి–జూన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న టైర్–2, 3 నగరాల్లో ఐటీ నియామకాలు పుంజుకున్నాయి. టీమ్‌లీజ్ తాజా గణాంకాల ప్రకారం ఇక్కడ గతంతో పోల్చితే 50 శాతానికిపైగా వృద్ధి కనిపించడం గమనార్హం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్టంట్‌మ్యాన్ మృతి.. పా.రంజిత్ ఎమోషనల్ పోస్ట్

తమిళ దర్శకుడు పా. రంజిత్ దర్శకత్వంలో వస్తున్న వెట్టువమ్ అనే సినిమా షూటింగ్‌లో అపశృతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్‌లో స్టంట్‌మ్యాన్ మోహన్‌రాజ్ (52) మృతి చెందారు. తమిళనాడు నాగపట్నం సమీపంలో కారుతో స్టంట్స్ చేస్తుండగా రాజు అకస్మాతుగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. రాజు మృతి పట్ల చిత్రబృందంతో పాటు దర్శకుడు పా.రంజిత్ సంతాపం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పా.రంజిత్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు.నీలం ప్రొడక్షన్స్ తరపున సంతాపం తెలుపుతూ.. తమిళనాడులోని నాగపట్టినం వద్ద జూలై 13వ తేదీ ఉదయం జరుగుతున్న మా "వెట్టువం" సినిమా సెట్స్‌లో మా సహచరుడు అద్భుతమైన స్టంట్ ఆర్టిస్ట్ మోహన్‌రాజ్‌ను కోల్పోయాం. అతడు చనిపోయిన విషయం తెలియగానే మా హృదయం బద్దలైంది. ఆయన భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు అలాగే మోహన్ రాజ్ అన్నను ప్రేమించేవాళ్లకు మా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాము .యాక్షన్ సన్నివేశం షూట్ చేసేటప్పుడు చాలా ప్లానింగ్, జాగ్రత్తలు తీసుకుంటాం. ఆ రోజు కూడా అలాగే అన్ని జాగ్రత్తలు తీసుకుని, ప్రార్థనలు చేసుకుని షూటింగ్ మొదలుపెట్టాం.



కానీ, అనుకోకుండా ఆయన చనిపోవడంతో అందరం షాక్‌లో ఉన్నాం. ఇది చాలా బాధగా ఉంది. మోహన్ రాజ్ అన్నను స్టంట్ టీమ్‌లోని వారితో పాటు మా యూనిట్ సభ్యులందరూ ఎంతో గౌరవించేవాళ్ళు. స్టంట్స్ చేయడంలో ఆయనకు ఎంతో అనుభవం ఉంది. ఆయన స్టంట్స్ డిజైన్, ప్లానింగ్‌పై మేమంతా ఆధారపడేవాళ్ళం.స్టంట్ డైరెక్టర్ దిలీప్ సుబ్బరాయన్ అన్ని జాగ్రత్తలు తీసుకుని, రక్షణ చర్యలు తీసుకుని షాట్ మొదలుపెట్టారు. ఇలా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా అతడిని కోల్పోవడం మమ్మల్ని చాలా కలచివేసింది. ఆయ కు మా గౌరవం, ప్రేమ ఎల్లప్పుడూ ఉంటాయి. మోహన్ అన్న మరణం చాలా బాధాకరం. భర్తగా, తండ్రిగా, అద్భుతమైన స్టంట్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. తాను ఎప్పుడు ఒక గొప్ప స్టంట్ ఆర్టిస్ట్‌గా గుర్తుండిపోవాలని మోహన్ అన్న కోరుకునేవాడు. ఆయన కోరుకున్నట్లుగానే ఎప్పుడూ మా జ్ఞాప కాల్లో అలాగేఉంటారంటూ పా.రంజిత్ రాసుకొచ్చాడు

# బిగ్‌బాస్‌లోకి చాహల్ మాజీ భార్య ధనశ్రీ వర్మ



భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, ప్రముఖ డ్యాన్సర్ ధనశ్రీ వర్మ, హిందీ బిగ్‌బాస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా వచ్చే సీజన్ 19లో ధనశ్రీ వర్మ పాల్గొనబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి, ఇప్పటికే ఆమె బిగ్‌బాస్ నిర్వాహకులతో చర్చలు జరిపినట్లు, ఆమె ఎంట్రీ దాదాపు ఖరారైనట్లు తెలుస్తుంది. కాగా దీనికి సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. బిగ్‌బాస్ సీజన్ 19 ఆగస్టు చివరి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సీజన్ బిగ్‌బాస్ చరిత్రలోనే అత్యంత ఎక్కువ కాలం (దాదాపు 5 నెలలు) సాగుతుందని చెబుతున్నారు. ధనశ్రీ వర్మతో పాటు 'ఇండియన్ ఐడల్ 5' ఫేమ్ శ్రీరామ చంద్ర, యూట్యూబర్ పూరవ్ జా, రాజ్ కుంద్రా, ఫైజల్ షేక్ వంటి ప్రముఖులు కూడా ఈ సీజన్‌లో పాల్గొంటారని వార్తలు వస్తున్నాయి..ధనశ్రీ వర్మ కెరీర్ విషయానికి వస్తే.. డ్యాన్సర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, యూట్యూబర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2020 డిసెంబర్‌లో క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్‌ను ప్రేమ వివాహం చేసుకుంది ధనశ్రీ. అయితే వీరిద్దరి రిలేషన్‌షిప్‌లో సమస్యలు తలెత్తడంతో 2025 మార్చి 20న ముంబై ఫ్యామిలీ కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నారు. ఇక విడాకుల తర్వాత ధనశ్రీ తన కెరీర్‌పై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవల రాజ్ కుమార్ రావు నటించిన 'భూల్ చుక్ మాఫ్' చిత్రంలోని 'టింగ్ లింగ్ సజ్నా' అనే పాటలో డ్యాన్స్ చేసి ఆకట్టుకుంది.

# హరిహర వీరమల్లు2 పై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన నిధి అగర్వాల్ ఫ్యాన్స్ ఖుష్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన భారీ పౌరాణిక చిత్రం 'హరి హర వీరమల్లు'. ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు.ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది.నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వార్2లో ఆ సీన్‌కి బొమ్మ చిరిగిపోవడం ఖాయమట

ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న భారీ మల్టీ స్టారర్ చిత్రం వార్ 2. ఇప్పుడు ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి తాజా వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా, టీజర్ విడుదల తరువాత కొంత మేర నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ ముమ్మరంగా మొదలవకపోవడం కూడా అభిమానుల్లో నిరాశ కలిగించింది.తాజాగా ఈ సినిమాను తెలుగులో విడుదల చేయనున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ చేసిన కామెంట్లు మళ్లీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఆ సీన్ బాగా వచ్చింది. స్క్రీన్ చిరిగిపోతుంది!" అంటూ ఎన్టీఆర్ మాస్ ఎంట్రీపై భారీ క్రేజ్‌ను క్రియేట్ చేశారు. అభిమానులు ఆ సీన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతేకాదు, ఈ సినిమా రైట్స్ ఎందుకు దక్కించుకున్నారనే ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం మరింత ఆసక్తికరంగా ఉంది. "హృతిక్ %-% ఎన్టీఆర్ స్క్రీన్ షేర్ చేసుకుంటారనే ఆలోచనే నాకు బేస్. నాగవంశీ మాట్లాడుతూ,వారిద్దరి మధ్య వార్



ఎలా ఉంటుందో ఇంట్రడక్షన్ సీన్ చూడాలని ఈ సినిమాను తీసుకున్నాను అని నాగవంశీ వెల్లడించారు.ఈ సినిమాకు 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. టెక్నికల్‌గా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్, పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాను న్న 'వార్ 2' సినిమాపై తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాల ంలో హిందీ డబ్ సినిమాల్లో ఇంత భారీ రేటుకు తెలుగు హక్కులు అమ్ముడైన సినిమా ఇదే కావడం విశేషం. హృతిక్, ఎన్టీఆర్ తలపడే సీన్ కచ్చితంగా పాన్ ఇండియా స్థాయిలో హైప్ తెచ్చిపెట్టేలా ఉంటుందని మేకర్స్, డిస్ట్రిబ్యూటర్లు ధీమాగా చెబుతున్నారు. మరి ఈ కలయిక మ్యాజిక్‌ని లేదో తెలు సుకోవాలంటే ఆగస్టు 14వరకూ వేచి చూడాల్సిందే!

# ఎల్లమ్మకు తమ్ముడి దెబ్బ



ఇటీవల విడుదలైన నితిన్ 'తమ్ముడు' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోర వైఫల్యం ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ ఫ్లాప్ ప్రభావం ఇప్పుడు హీరో నితిన్ కెరీర్‌పై గట్టిగా పడింది. దాంతో ఆయన తదుపరి ప్రాజెక్టుల భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దిల్ రాజు నిర్మాణంలో, బలగం ఫేమ్ వేణు యెల్దండి దర్శకత్వంలో తెరకెక్కాల్సిన 'ఎల్లమ్మ' ప్రాజెక్టుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. అసలు సినిమా ఉంటుందా అనే కొత్త ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ఇరవై ఏండ్ల కెరీర్‌లో సినిమా ఇండస్ట్రీలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న నితిన్ ఇప్పటివరకు 30కి పైగా సినిమాలు చేయగా అందులో 75 శాతం ఫెయిల్యూర్స్ ఉన్నాయి. పది సినిమాలు వస్తే అందులో ఒకటి రెండు మాత్రమే విజయం సాధివచడం విశేషం. ఫెయిల్యూర్ వ,చ్చిన ప్రతీ సారి తర్వాత వచ్చే సినిమా బ్లాక్ బస్టర్ వస్తుందనేంతగా హైప్ వచ్చి అఖరికి వచ్చే సరికి చతికిల పడిపోవడం నితిన్‌కు కామన్ అయిపోయింది.ఇటీవల రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాల రిలీజ్‌కు ముందు వచ్చిన క్రేజ్ ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇక.. దిల్ రాజుతో తమ్ముడు సినిమా జరుగుతుండగానే నితిన్ అదే బ్యానర్‌లో బలగం వంటి క్లాసిక్ సినిమాను అందించిన వేణు యెల్దండి దర్శకత్వంలో 'ఎల్లమ్మ' సినిమాను ప్రకటించారు. హీరోయిన్‌గా సాయిపల్లవి, కీర్తి సురేష్‌లను సంప్రదించినా వారు ప్రాజెక్ట్‌కి నో చెప్పినట్లు తెలుస్తోండగా.. ఇప్పుడు 'తమ్ముడు' ఫలితం చూసి ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందా లేదా అన్నది సందేహంగా మారింది. అయితే.. ఇప్పుడు తప్పుడు సినిమా ఫలితం ఎల్లమ్మ సినిమాపై గట్టిగానే పడినట్లు తెలుస్తోంది. సుమారు రూ. 75 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన తమ్ముడు సినిమాకు రెండు తెలుగు రాష్ట్రాలలో రూ.22 కోట్ల బిజినెస్ జరగ్గా, బ్రేక్ ఈవెన్‌కి రూ.22.5 కోట్లు రాబట్టాలి. కానీ థియేట్రికల్ రన్ ముగిసే సరికి రూ.5 కోట్లు కూడా రాబట్టలేదు. కేవలం రూ.3.5 కోట్లు మాత్రమే రాబట్టి ఘోర పరాభవం ఎదురైంది. ఓటీటీ రైట్స్‌తో ఇందులో సగం తిరిగి వచ్చినా మరో పాతిక, ముప్పై కోట్ల వరకైతే నష్టాలు భరించక తప్పని పరిస్థితి. తమ్ముడు సినిమా విషయంలో ఒక్కసారిగా వచ్చిన ఈ ఫలితంతో నితిన్ మార్కెట్ ఒక్కసారిగా పడిపోయింది. దీంతో ఎల్లమ్మ సినిమాను ముందుగకు తీసుకెళ్లాలా లేదా అనే డౌటానుమానాల్లో దిల్ రాజు అండ్ టీం ఉన్నట్లు తెలుస్తోంది ఇప్పటికే ఈ సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్'తో భారీ నష్టాలు చూసిన దిల్ రాజు, 'తమ్ముడు' ఫ్లాప్‌తో మరింత జాగ్రత్తగా మారినట్లు తెలుస్తోంది. 'ఎల్లమ్మ' కోసం కూడా భారీ బడ్జెట్ అవసరం. దీంతో దిల్ రాజు ఇప్పుడు ఆలోచనల్లో పడ్డట్లు తెలుస్తోంది. అయితే.. నితిన్ ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ డీల్‌కి ఒప్పుకోవడం తప్ప మరో దారి లేదని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఈ వార్తలన్నీ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయే తప్పా దిల్ రాజు నుంచి గానీ నితిన్, వేణు టీం ల నుంచి ఎలాంటి అప్డేట్ లేదు. 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్‌పై స్పష్టత కోసం మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారేమో చూడాలి.

# ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాపై నాగవంశీ అప్‌డేట్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఒకటి చేస్తున్నాడు తారక్. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం బరువు కూడా చాలా తగ్గాడు తారక్.ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను



బరువు కూడా చాలా తగ్గాడు తారక్.భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంఛింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు.

# ప్రముఖ నటుడు, నిర్మాత ధీరజ్ కుమార్ కన్నుమూత



హిందీ చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటుడు, ప్రముఖ టెలివిజన్ నిర్మాత ధీరజ్ కుమార్ 79 ఏళ్ల వయసులో కన్నుమూశారు. గత కొంతకాలంగా న్యూమోనియాతో బాధపడుతున్న ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం 11:40 గంటలకు ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ధీరజ్ కుమార్ మరణం బాలీవుడ్‌తో పాటు టెలివిజన్ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతిపట్ల అభిమానులు, సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. 1965లో సినీ రంగ ప్రవేశం చేసిన ధీరజ్ ఎన్నో హిందీ, పంజాబీ చిత్రాలలో నటించారు. 'క్రియేటివ్ ఐ' ప్రొడక్షన్ హౌస్‌ని స్థాపించి 'ఓం నమః శివాయ'తో పాటు ప్రముఖ ఆధ్యాత్మిక టీవీ సీరియల్స్‌ను నిర్మించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861